


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 263 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 30 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :263 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 30 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## వీళ్లు అంతకంటే హానికరం...
# రాష్ట్రం నుంచి తరిమికొడదాం
### కడపలో ముగిసిన టీడీపీ మహానాడు

- ముగింపు సభలో చంద్రబాబు ప్రసంగం
- ఆర్థిక ఉగ్రవాదులపై 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' కు పిలుపు
- కడప మహానాడు వేదికగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటన
- టీడీపీ కార్యకర్తల త్యాగాలతోనే ప్రజాపాలన సాధ్యమైందని వ్యాఖ్య

వివరాలు 2లో..



## చంద్రబాబు పాలనపై విడదల రజని ఫైర్



- చంద్రబాబు ఆర్థిక అభివృద్ధి పేరుతో తన వారికి మేలు చేస్తున్నారని విడదల రజని
- పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదని విమర్శ
- వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారని ఫైర్

వివరాలు 2లో..

## కడప ఇంకా జగన్ అడ్డా ఎలా అవుతుంది...
# ఇది చంద్రబాబు ఖిల్లా

- చరిత్రలో తొలిసారి కడపలో టీడీపీ మహానాడు నిర్వహణ
- చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బీటెక్ రవి
- పులివెందులకు తాగు, సాగునీరు ఇచ్చింది చంద్రబాబేనని స్పష్టీకరణ
- జగన్ రెడ్డి, అవినాష్ రెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమన్న జోస్యం

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు మహానాడు నిర్వహించలేదని, చరిత్రలో తొలిసారిగా ఇక్కడ ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు క ృతజ్ఞతలు తెలుపుకుం టున్నానని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. కడపలో మహానాడు చివరి రోజున

వివరాలు 2లో..



# వల్లభనేని వంశీకి కోర్టులో ఊరటతో పాటు ఎదురుదెబ్బ

- నకిలీ ఇళ్ల పట్టాల కేసు
- వంశీని కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు
- వంశీ రిమాండ్ జూన్ 12 వరకు పొడిగింపు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో ఈరోజు నూజివీడు కోర్టులో మిశ్రమ అనుభవాలు ఎదురయ్యా యి. వంశీని రెండో సారి పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ హనుమాన్ జంక్షన్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. గతంలో

వివరాలు 2లో..



## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

- పీఓకే ప్రజలు మనవారే, భారత్‌తో బలమైన బంధాలున్నాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పీఓకే త్వరలోనే రాజకీయంగా భారత్‌లో ఏకమవుతుందని ధీమా వ్యక్తం చేసిన రక్షణ మంత్రి
- "ఆపరేషన్ సిందూర్"తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య
- దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకమని రుజువైందని వెల్లడి

వివరాలు 2లో..



## రక్షణ కొనుగోళ్ల జాప్యంపై ఎయిర్ చీఫ్ మార్షల్ తీవ్ర ఆందోళన..
### అవి రావని సంతకాలు చేసినప్పుడే తెలుస్తుందని కీలక వ్యాఖ్య



- సంతకాలు తప్ప ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదన్న అమర్ ప్రీత్ సింగ్
- తేజస్ యుద్ధ విమానాల ఆలస్యమయ్యాయని, ఒక్కటీ చేతికి రాలేదని వ్యాఖ్య
- 'ఆపరేషన్ సిందూర్' ఓ జాతీయ విజయమన్న వైమానిక దళాధిపతి
- ఈ ఆపరేషన్‌తో భవిష్యత్ రక్షణ వ్యూహాలపై స్పష్టత వచ్చిందన్న ఐఏఎఫ్ చీఫ్

పెన్ పవర్ డెస్క్:దేశ రక్షణ రంగంలో కీలకమైన సేకరణ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాకపోవడంపై భారత వైమానిక దళ ప్రధానాధికారి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## రాజారెడ్డి శతజయంతి... సమాధి వద్ద నివాళి కార్యక్రమానికి దూరంగా జగన్

- పులివెందులలోని రాజారెడ్డి ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల నివాళి
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన విజయమ్మ, షర్మిల
- తాత శతజయంతిని విజయవాడలో జరుపుకున్న జగన్

పెన్ పవర్ డెస్క్:దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి, వైసీపీ అధి నేత జగన్ తాత రాజారెడ్డి శతజయంతి నేడు. ఈ సందర్భంగా పులివెందులలోని డిగ్రీ కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న రాజారెడ్డి

వివరాలు 2లో..



## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత
- విజయవాడలో ట్రయల్ రన్, సేవా శిబిరాన్ని పరిశీలించిన మంత్రి మనోహర్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణా ల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభిం చనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి,

వివరాలు 2లో..



## ధైర్యముంటే రేపే ఎన్నికలు నిర్వహించండి....
### ప్రధాని మోదీకి సవాల్ విసిరిన మమతా!

- పశ్చిమ బెంగాల్ టీఎంసీ ప్రభుత్వం అవినీతిమయం, క్రూరమైనదన్న ప్రధాని మోదీ
- రాష్ట్రంలో హింస, అరాచకం, నిరుద్యోగం పెరిగాయని విమర్శ
- ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- రేపు ఎన్నికలు నిర్వహించినా మేం రెడీ అంటూ ప్రధానికి సవాల్
- ఆపరేషన్ సిందూర్‌ను బీజేపీ రాజకీయం చేస్తోందని మమత ఆరోపణ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

నిజమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాల్సిన కష్టం కాదు ఇది. ఒకవైపు కుమారుడు. మరొకరు కుమార్తె. ఇద్దరూ రక్తం పంచుకుపుట్టిన వారే. పేగు తెంచుకున్న వారే పీకలు కోసేందుకు సిద్ధమవ్వడం అదీ తన కళ్ల ముందే జరుగుతుండటం ఏ తండ్రికీ రాకూడని కష్టం. ఆస్తిపాస్తులంటే...అటో ఇటో పంచి ఇవ్వవచ్చు. కానీ పార్టీని పంచి పెట్టడమంటే ఆచరణలో సాధ్యం కాదు. ఇందులో తూనికలు.. కొలతలు... బరువులకు తావుండదు. ఒకే లెక్క. ప్రాంతీయ పార్టీలో ఒకరి నాయకత్వమే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. నెంబర్ వన్, నెంబర్ 2 అనేది ఉంటే అది పార్టీ పతనానికి దారి తీస్తుంది. అందుకే నెంబర్ 2 ప్రాంతీయ పార్టీల్లో ఉండనే ఉండవు. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు పెద్ద కష్టమే వచ్చిపడింది. ఏ తండ్రికి రాని రాజకీయ నష్టం సొంత కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది.

**కేటీఆర్ కే పగ్గాలు...**

బయట వ్యక్తులనయితే కేసీఆర్ అస్సలు లెక్క చేయరు. వెనువెంటనే పార్టీ నుంచి బయటకు పంపేవారు. కానీ ఇప్పుడు తన కుమార్తె కల్వకుంట్ల కవితను బయటకు పంపలేని పరిస్థితి. అలాగని కేటీఆర్ కు కాదని కవిత కు ప్రాధాన్యత ఇవ్వలేని స్థితి. గత కొంతకాలంగా కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. క్యాడర్ నుంచి నేతలు కేటీఆర్ కు దగ్గరయ్యారు. తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కు ఇవ్వాలని భావించి అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అప్పుడే అందరికీ వారసత్వం విషయంలో కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. బహుశ కవితకు కూడా అప్పుడే అర్థమయి ఉండాలి. కానీ ఇన్నేళ్లు ఆగి ఇప్పుడు రివర్స్ అయ్యారంటే కేవలం రాజకీయమొక్కటే కాదనే వారు కూడా ఉన్నారు.

**ముందే తెలిసినా కేసీఆర్...**

బీజేపీతో బీఆర్ఎస్ ను విలీనం చేయాలన్న ప్రతిపాదనను తాను వ్యతిరేకించినందునే తనపై పెయిడ్ ఆర్టిస్టుల చేత కొందరు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ కవిత ఫైర్ అయ్యారు. ఇంతకీ కవిత ఏం ఆశిస్తున్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత. ఆయనతో నేరుగా కలసి చెప్పుకునే అవకాశం ఉంది. ఒకవేళ చెప్పినా కేసీఆర్ కవిత ప్రతిపాదనలకు అంగీకరించకపోయి ఉండాలి. అందుకే కవిత బహిరంగంగానే తన సోదరుడు కేటీఆర్ పై నేరుగా బాణాలు గురిపెట్టారని అనుకోవాలి. కేసీఆర్ కు కూడా ఇది ముందే తెలిసి ఉంటుంది. కవిత తాను స్పష్టంగా లేఖల ద్వారా తెలియజేసినప్పుడే కేసీఆర్ కు అర్థమయి దానిని మొదట్లోనే తుంచి వేసే ప్రయత్నం చేయాల్సింది. కానీ కల్వకుంట్ల కవిత నుంచి ఇలాంటి రియాక్షన్ రాదని గులాబీ బాస్ ఊహించి ఉండవచ్చు.

**క్యాడర్ లో అయోమయం...**

అయితే బీఆర్ఎస్ లో అన్నా చెల్లెళ్ల వివాదం కారు పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంటుంది. సహజంగా కేటీఆర్ వైపు కేసీఆర్ మొగ్గు చూపే అవకాశాలున్నాయి. కేటీఆర్ ను కాదని కవిత వైపు కేసీఆర్ చూడకపోవచ్చని కూడా అంటున్నారు. మేనల్లుడు హరీశ్ రావు నుంచి ఈ ప్రమాదం ఎప్పుడైనా వస్తుందని భావించిన కేసీఆర్ కు కుమార్తె నుంచి రావడం మింగుడుపడని విషయమే. ఇద్దరినీ కలసి కూర్చోబెట్టి కేసీఆర్ రాజీ ప్రయత్నం చేసినా అది అతుక్కోలేనంత దూరం వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు వచ్చిన కష్టం మామూలుది కాదు. వదిలేసేది కాదు. కవితను ఇలానే వదిలేస్తే ఆమె చేసే వ్యాఖ్యలు పార్టీని మరింత డ్యామేజ్ చేస్తాయి. అందుకే కేసీఆర్ ఏం చేయనున్నారన్నది ఇప్పుడు గులాబీ పార్టీలో జరుగుతున్న చర్చ. మరి ఏం జరుగుతుందన్నది చూడాలంటే కొంత సమయం వెయిట్ చేయక తప్పదు.

## రక్షణ కొనుగోళ్ల జాప్యంపై ఎయిర్ చీఫ్ మార్షల్ తీవ్ర ఆందోళన..

- మొదటి పేజీ తరువాయి

ము ఖ్యంగా స్వదేశీ పరిజ్ఞానంతో చేపడుతున్న ప్రాజెక్టులు ఆలస్యం అవుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వెలిబుచ్చారు. "చాలాసార్లు, కాంట్రాక్టులపై సంతకాలు చేసేటప్పుడే ఆ వ్యవస్థలు ఎప్పటికీ మన చేతికి రావని మాకు తెలుస్తుంది. కాలపరిమితులు పెద్ద సమస్య. ఒక్క ప్రాజెక్టు కూడా సమయానికి పూర్తయినట్లు నాకు గుర్తులేదు. సాధించలేని దాని గురించి మనం ఎందుకు వాగ్దానం చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ ఎంకే1ఏ కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, 2021 ఫిబ్రవరిలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)తో రూ. 48,000 కోట్ల విలువైన ఒప్పందం కుదిరినప్పటికీ, ఆర్డర్ చేసిన 83 విమానాల్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు అందలేదని ఆయన తెలిపారు. వాస్తవానికి, వీటి డెలివరీ 2024 మార్చిలోనే ప్రారంభం కావాల్సి ఉంది. "తేజస్ ఎంకే1 డెలివరీలు ఆలస్యమయ్యాయి. తేజస్ ఎంకే2 నమూనా ఇంకా బయటకు రాలేదు. 'అమ్కా' స్టెల్త్ యుద్ధ విమానానికి సంబంధించి కూడా ఇంకా నమూనా సిద్ధం కాలేదు" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు."మనం కేవలం భారత్‌లో తయారు చేయడం గురించే కాదు. డిజైనింగ్ గురించి కూడా మాట్లాడాలి. దళాలకు, పరిశ్రమలకు మధ్య నమ్మకం ఉండాలి. మనం చాలా పారదర్శకంగా ఉండాలి. ఒకసారి దేనికైనా కట్టుబడితే, దాన్ని అందించాలి. మేక్ ఇన్ ఇండియా కోసం వాయుసేన తన వంతు కృషి చేస్తోంది" అని ఆయన అన్నారు. "భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలంటే, మనం వర్తమానానికి కూడా సిద్ధంగా ఉండాలి. పదేళ్లలో పరిశ్రమల నుంచి మనకు ఎక్కువ ఉత్పత్తి రావచ్చు. కానీ ఈ రోజు మనకు అవసరమైనవి ఈ రోజే కావాలి. మనం తక్షణమే కార్యాచరణను వేగవంతం చేయాలి. మన దళాలను శక్తిమంతం చేయడం ద్వారానే యుద్ధాల్లో గెలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్న కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్' అనేది దేశానికి దక్కిన గొప్ప విజయం. దీనిని అత్యంత ప్రణాళికాబద్ధంగా, వృత్తి నైపుణ్యంతో అమలు చేశాం. మేము సత్య మార్గంలో నడిచాం. అందుకే దైవం కూడా మాకు అండగా నిలిచాడని నేను నమ్ముతున్నాను" అని తెలిపారు.ఈ కచ్చితమైన దాడుల ద్వారా భవిష్యత్ రక్షణ అవసరాలు, వ్యూహాలపై భారత్‌కు స్పష్టమైన అవగాహన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. "యుద్ధ స్వరూపం నిరంతరం మారుతోంది. ప్రతిరోజూ నూతన సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం మన యుద్ధ తంత్రాలలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' మనం భవిష్యత్తులో ఏ దిశగా పయనించాలో, మనకు ఎలాంటి వనరులు అవసరమో స్పష్టం చేసింది. అందువల్ల, మన ఆలోచనా విధానంలో కూడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఇప్పటికే కృషి జరుగుతోంది. ఇప్పటివరకు ఎదురైన సవాళ్లను విజయవంతంగా అధిగమించగలిగాం కాబట్టి, భవిష్యత్తులో కూడా దేశానికి అవసరమైన సేవలు అందిస్తామని నేను విశ్వసిస్తున్నాను" అని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు."మనం ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా, వాయుశక్తి లేకుండా చేయలేం. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది చాలా బాగా నిరూపితమైంది" అని అన్నారు. "అధునాతన మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ)లో ప్రైవేటు పరిశ్రమల భాగస్వామ్యానికి కూడా అనుమతి లభించింది. ఇది చాలా పెద్ద ముందడుగు. ప్రైవేటు పరిశ్రమలపై దేశానికి ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని పెద్ద విషయాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం భారతదేశంలో ఉత్పత్తి చేయడం గురించి మాత్రమే కాకుండా, భారతదేశంలోనే రూపకల్పన చేయడం, అభివృద్ధి చేయడం కూడా ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు.

### పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. "గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు. "ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

# వీళ్లు అంతకంటే హానికరం...
# రాష్ట్రం నుంచి తరిమికొడదాం

పాకిస్థాన్ ఉగ్రవాదులను ఏరిపారేసిన 'ఆపరేషన్ సింధూర్' తరహాలో రాష్ట్రంలో 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' చేపట్టి, ఆర్థిక ఉగ్రవాదులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదకరమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక నేరగాళ్లు సమాజానికి అంతకంటే ఎక్కువ హానికరమని ఆయన అన్నారు. కడప శివార్లలో గురువారం జరిగిన మహానాడు మూడో రోజు బహిరంగ సభలో ఆయన పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. ప్రజలు నమ్మి ఓటేస్తే జె బ్రాండ్ల మద్యం, గంజాయి, డ్రగ్స్‌తో వారి ఆరోగ్యాలను నాశనం చేశారని విమర్శించారు. అడవులను ఆక్రమించి ఎస్టేట్‌లు నిర్మించుకున్నారని, కొండలు, చెరువులను కూడా కబ్జా చేశారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల నుంచి ఎస్టేట్‌ల వరకు అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వైకాపాకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. పార్టీ ఎలా ఉండాలో, పాలన ఎలా సాగాలో చెప్పడానికి టీడీపీ ఒక కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో, పార్టీ ఎలా నడపకూడదో చెప్పడానికి వైకాపా మరో కేస్ స్టడీ అని ఆయన వ్యాఖ్యానించారు.

**మహానాడుకు అపూర్వ స్పందన**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడప అయిన కడపలో జరిగిన తొలి మహానాడుకు అద్భుత స్పందన లభించిందని, ఇది సూపర్ హిట్ అయిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది మే 2న ప్రజాగళం సభలో "కడప రాజకీయం మారుతోంది" అన్న తన మాట అక్షరాలా నిజమైందని గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో 10 స్థానాలకుగాను 7 సీట్లు కూటమి గెలుచుకుందని, వచ్చే ఎన్నికల్లో 10కి 10 సీట్లు గెలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాయలసీమ ప్రజలు ఈ ఎన్నికల్లో 52 స్థానాలకు 45 స్థానాల్లో కూటమిని గెలిపించి అద్భుత తీర్పు ఇచ్చారని, ఇది తమపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా ధ్వంసమైందని, రూ.10 లక్షల కోట్ల అప్పులు, రూ.1.20 లక్షల కోట్ల బకాయిలు మిగిల్చి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, క్లైమోర్ మైన్‌లకే భయపడని తాను ఇలాంటి సమస్యలకు భయపడనని, అనుభవంతో, మనోధైర్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. ఏడాది కాలంలోనే సుపరిపాలన అంటే ఏంటో చూపిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

**సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం**

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అని, సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ నాంది పలికారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం వివిధ వర్గాలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 64 లక్షల మందికి ఏటా రూ.33,000 కోట్లు పింఛన్లకే ఖర్చు చేస్తున్నామని తెలిపారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి తొలి సంతకం హామీని నిలబెట్టుకున్నామన్నారు. 'దీపం-2' కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వందల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని, 203 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, 21 దేవాలయాల్లో నిత్యాన్నదానం మొదలుపెట్టామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను పునరుద్ధరించామని వివరించారు.

తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, వారి అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తామని చంద్రబాబు అన్నారు. బడ్జెట్‌లో బీసీలకు రూ.47,456 కోట్లు కేటాయించామని, నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామని, చేనేతలకు జీఎస్టీ రద్దు చేశామని, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు, చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10% కేటాయింపు, మత్స్యకారులకు 'మత్స్యకార భరోసా' కింద రూ.20 వేల ఆర్థిక సాయం వంటి పలు కార్యక్రమాలను వివరించారు.

**యువత, రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట**

యువత భవిష్యత్తు కోసమే తాను పనిచేస్తున్నానని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. నూతన పారిశ్రామిక విధానాలతో రాష్ట్రానికి రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, దేశీయ పెట్టుబడుల్లో అగ్రస్థానంలో, వృద్ధిరేటులో రెండో స్థానానికి చేరుకున్నామని అన్నారు. రాయలసీమను రాళ్ల సీమగా కాకుండా రాష్ట్రానికి మణిహారంగా తీర్చిదిద్దుతామని, ఇక్కడ ఫ్యాక్షన్‌కు తావులేకుండా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 12 లోగా కడపలో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని, రెండు దశల్లో రూ.9,000 కోట్లతో నిర్మించి 6 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. సీమలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని, గాలేరు-నగరి పనులకు రూ.1,000 కోట్లు తక్షణం విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మహానాడులో తీర్మానించిన 6 శాసనాలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని తీసుకొస్తామని, 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2 లక్షల 67 వేలు కాగా, వచ్చే 22 ఏళ్లలో దానిని రూ.55 లక్షలకు పెంచే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా, కోడూరు నుంచి సైకిల్‌పై మహానాడుకు వచ్చిన కార్యకర్తను సీఎం సన్మానించారు. కడప తాగునీటి సమస్య పరిష్కారానికి, బుగ్గవంక చెరువు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు.

## ధైర్యముంటే రేపే ఎన్నికలు నిర్వహించండి.... ప్రధాని మోదీకి సవాల్ విసిరిన మమతా!

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల తూటాలు పేలాయి. అలీపుర్‌దువార్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. టీఎంసీ సర్కార్ "క్రూరమైనదని", అవినీతి ఊబిలో కూరుకుపోయిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హింస, అరాచకం, నిరుద్యోగం పెట్రేగిపోయాయని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రధాని ఆరోపణలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంతే ఘాటుగా బదులిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా పోరాడుతున్న తరుణంలో, ఆపరేషన్ సిందూర్ వంటి సున్నితమైన అంశాలను బీజేపీ రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ధైర్యముంటే రేపే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధానికి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలు తన వెంటే ఉన్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ముర్షిదాబాద్, మాల్దాలలో జరిగిన మత ఘర్షణలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇవి నిదర్శనమని మోదీ అన్నారు. బెంగాల్ అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఉపాధ్యాయ నియామక కుంభకోణం వేలాది కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయంలోనూ న్యాయస్థానాలు

జోక్యం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. ఉగ్రవాదులకు సిందూరం శక్తిని చూపించామని, పాకిస్థాన్ ఉగ్రవాదానికి మాత్రమే ఆశ్రయం కల్పిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. మరోవైపు, మమతా బెనర్జీ మాట్లాడుతూ, తమది మానవతా ప్రభుత్వమని, బీజేపీ విధానాలు విభజనవాదంతో కూడుకున్నవని ఆరోపించారు. మాల్దా, ముర్షిదాబాద్ అల్లర్లకు బీజేపీనే కారణమని ఆమె ప్రత్యారోపణ చేశారు. ఈ పరస్పర విమర్శలు, సవాళ్లతో బెంగాల్ రాజకీయాలు మరింత రసకందాయంలో పడ్డాయి.

## కడప ఇంకా జగన్ అడ్డా ఎలా అవుతుంది... ఇది చంద్రబాబు ఖిల్లా

- మొదటి పేజీ తరువాయి

జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఇది జగన్ ఇలాకాలో మహానాడు జరుగుతోందని కొందరు మీడియా మిత్రులు రాస్తున్నారు. 2024 ఎన్నికలకు ముందు వరకు కడప జగన్ అడ్డా కావొచ్చు. కానీ, 2024 ఎన్నికల్లో జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడు స్థానాల్లో టీడీపీ జయకేతనం ఎగురవేసిన తర్వాత కూడా ఇది ఎలా జగన్ ఇలాకా అవుతుంది? ఇది చంద్రబాబు గారి అడ్డా బిడ్డా" అని బీటెక్ రవి ఉద్ఘాటించారు. వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు."దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి, వారి నిధులతో తెలుగుగంగ ప్రాజెక్టును పూర్తి చేశారు. అలాగే, రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాలేరు-నగరి, హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకాలకు ఆయనే శ్రీకారం చుట్టారు," అని గుర్తుచేశారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గాలేరు-నగరి టన్నెల్ పనులతో పాటు ఇతర పెండింగ్ పనులను పూర్తిచేసి, కుప్పం కంటే ముందే పులివెందులకు నీరు అందించారని కొనియాడారు."చంద్రబాబు గారి కృషితోనే నేడు పులివెందుల హార్టికల్చర్ హబ్‌గా మారింది. ఇక్కడ పండిస్తున్న అరటి, బత్తాయి పంటలు ఢిల్లీ, ముంబై వంటి నగరాలకే కాకుండా విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి" అని ఆయన తెలిపారు. పులివెందులకు చెందిన ఇద్దరు ముఖ్యమంత్రులు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేకపోయారని, గత ఏడాది కూడా పులివెందుల ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు జల్ జీవన్, అమృత్ పథకాల ద్వారా పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరు అందించారని ప్రశంసించారు. అయితే, జగన్ రెడ్డి మాత్రం నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను అడ్డుకున్నారని ఆరోపించారు.కడప జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ, గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన చుట్టూ ఉన్న కేసుల కోసం ఢిల్లీ చుట్టూ తిరగడానికే ప్రాధాన్యత ఇచ్చారని, జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని బీటెక్ రవి విమర్శించారు. "జూన్ 10న కడప స్టీల్ ప్లాంట్ పనులను చంద్రబాబు గారు ప్రారంభిస్తారని చెప్పడం సంతోషకరం. గత పాలకుడు కేసుల నుంచి బయటపడటం కోసమే సమయం కేటాయించారు తప్ప, ప్రజల కోసం ఏమీ చేయలేదు" అని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో కొప్పర్తిలో రూ.3,200 కోట్లతో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తున్నామని, నారా లోకేశ్ నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రతిపక్ష నాయకులు ఎప్పుడు బయట ఉంటారో, ఎప్పుడు జైలుకు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొందని బీటెక్ రవి ఎద్దేవా చేశారు. "గతంలో వైఎస్ఆర్ హయాంలో అనేక మంది ఐఏఎస్ అధికారులు జైలుకు వెళ్లారు. ఇప్పుడు జగన్ రెడ్డి వల్ల ధనుంజయ రెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు వంటి అధికారులు కూడా జైలుకు వెళతారు" అని జోస్యం చెప్పారు. పరిటాల రవి హత్య కేసు, మద్దెలచెరువు సూరి హత్య కేసు, గాలి జనార్దన్ రెడ్డి కేసుల్లో నిందితులంతా జైలుకు వెళ్లారని గుర్తుచేస్తూ, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి, లిక్కర్ కేసులో జగన్ రెడ్డి కూడా వచ్చే మహానాడు నాటికి జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు పాలనపై విడదల రజని ఫైర్

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆర్థిక అభివృద్ధి పేరుతో కేవలం ఆయన అనుయాయులకే ప్రయోజనం చేకూరుతోందని, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని మాజీ మంత్రి విడదల రజని తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని, ప్రస్తుత చంద్రబాబు పాలనలో ప్రజల ఆశలు అడియాశలయ్యాయని విడదల రజని అన్నారు. "పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోంది? ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు సకాలంలో విడుదల కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను ఇలా పీడించడం తగదు" అని ఆమె వ్యాఖ్యానించారు.చంద్రబాబు పాలనలో రైతులు నిరసన బాట పట్టారని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఊసే లేదని రజని ఆరోపించారు. "ఆర్థిక అభివృద్ధి పేరుతో మీ మనుషులకు మేలు చేస్తున్నారు తప్ప, పేదలకు సంక్షేమం అందించాలన్న ఆలోచన చంద్రబాబుకు లేదు. ఇప్పుడు ఏ పథకం గురించి అడిగినా పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) పద్ధతి అంటున్నారంటూ" ఆమె మండిపడ్డారు.

జగన్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 17 కొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, వైద్య విద్యార్థుల ఆశలను నెరవేర్చాలని చూశారని రజని గుర్తుచేశారు. "కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసి, నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని జగన్ గారు భావించారు. అలాంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతోంది. ఒక సంస్థతో సర్వే చేయించి, ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా నివేదిక తెప్పించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను, ఒక్కో కాలేజీని సంవత్సరానికి కేవలం 5 వేల రూపాయలకు లీజుకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం?" అని ఆమె ప్రశ్నించారు.

## వల్లభనేని వంశీకి కోర్టులో ఊరటతో పాటు ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

ఇదే కేసులో రెండు రోజుల పాటు వంశీని విచారించినందున, మళ్లీ కస్టడీ అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఆ సమయంలో వంశీ అస్వస్థతకు గురవడంతో విచారణ సరిగా జరగలేదని పోలీసులు వాదించినప్పటికీ, కోర్టు అంగీకరించలేదు.

**రిమాండ్ పొడిగింపు**

అయితే, ఇదే కేసులో వంశీకి విధించిన రిమాండ్ నేటితో ముగియడంతో, పోలీసులు ఆయనను వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం వంశీకి జూన్ 12 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు, అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వంశీ నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది.

ఇదిలా ఉండగా, అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించి వంశీ ముఖ్య అనుచరుడిగా భావిస్తున్న ఓలుపల్లి మోహన్ రంగాను రెండు రోజుల పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో పోలీసులు రంగాను విజయవాడ జిల్లా జైలు నుంచి గన్నవరం ఆసుపత్రికి తరలించి, వైద్య పరీక్షల అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తున్నారు.

## రాజారెడ్డి శతజయంతి... సమాధి వద్ద నివాళి కార్యక్రమానికి దూరంగా జగన్

- మొదటి పేజీ తరువాయి

ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు నివాళి అర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో రాజారెడ్డి శతజయంతి కేకును కట్ చేసి అక్కడున్న వారందరికీ అందించారు. చర్చిలో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరోవైపు తన తాత రాజారెడ్డి ఘాట్ వద్ద నివాళి కార్యక్రమానికి వైసీపీ అధినేత జగన్ దూరంగా ఉన్నారు. ఈరోజు ఆయన తన తాత శతజయంతిని విజయవాడలోని నిర్మల శిశు భవన్ లో తన భార్య భారతితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు జగన్ మేనత్త విమలారెడ్డి కూడా ఉన్నారు. పిల్లలతో కలిసి వీరు కేక్ కట్ చేశారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- మొదటి పేజీ తరువాయి

కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.

క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# వైభవంగా కనకదుర్గ అమ్మవారి 10వ వార్షికోత్సవం



**కె గంగవరం పెన్ పవర్ మే29:**
కె గంగవరం మండలం కోటిపల్లి శెట్టిబల్జి పేటలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 10వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులు వంకా రామకృష్ణ చే అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

# మైనర్ బాలికపై అత్యాచారం

## అత్యాచారం చేసిన యువకుడు పరారు

**కె గంగవరం పెన్ పవర్ మే 29:**
ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించి మోసం చేసి గర్భవతిని చేసి యువకుడు మొహం చాటేసిన యువకుని వద్దంటుంది.కే గంగవరం మండలం పామర్రుకు చెందిన మందపల్లి సాగర్ అనే యువకుడు అదే పేటకు చెందిన ఒక మైనర్ బాలికతో సంబంధం ఏర్పరచుకున్నాడు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భవతిని చేశాడు ప్రస్తుతం ఆమె ఏడవ నెల గర్భవతిగా ఉంది.అప్పటినుంచి ఆమె పెళ్లి చేసుకోవాలని సదర సాగర్ అడుగుతున్న కుదరదు అని చెబుతూ ఉన్నాడు. బాలిక కుటుంబీకులు స్థానిక పెద్దలను ఆశ్రయించారు.అక్కడ ఏమి ఫలితం తేలక పోవడంతో పోలీసులు ఆశ్రయించారు. దానిపై రామచంద్రపురం డిఎస్పి బి రఘువీర్ అమలాపురం మహిళా ఎస్సై గంగాభవాని పామర్రు ఎస్సై షేక్ జాన్ బాషా సిబ్బందితో పామర్రులో గురువారం సాయంత్రం విచారణ నిర్వహించారు.గ్రామస్తుల చెప్పిన వివరాలను నమోదు చేసుకున్నారు అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ సదరు యువకునిపై ఫోక్ షో కేసు నమోదు చేశామని ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.





# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 29:**
తాగునీటి కోసం పెంటపాడు మండలం రావిపాడు బీసీ కాలనీవాసులు ఖాళీ బిందెలతో గురువారం నిరసన తెలిపారు. వెంకటేశ్వర గుడి ప్రక్కగల బీసీలు నివాస ప్రాం ప్రజలకు గ్రామపంచాయతీ తాగునీరు అందించడం లేదని ఆందోళన చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి తాగడానికి మంచినీరు ప్రైవేటుగా కొనుగోలు చేసుకోని జీవనం కొనసాగిస్తున్నారని సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు తెలిపారు. ఆయన ఆ గ్రామంలో నివాస ప్రాంతానికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల కిందట ఇక్కడ ప్రాంత ప్రజలు పోరాటం ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేశారని చెప్పారు . కొంతకాలం నీరు వచ్చిందని, తర్వాత నుంచి మంచినీళ్లు రావడం లేదని తెలిపారు. కనీసం ఒక్క చుక్క నీరు అందించడం లేదని, కాలువ నీళ్లు వాడుకోవడానికి ఉపయోగిస్తున్నారని వివరించారు. ఆ ప్రాంతంలో రోడ్డు కూడా లేదని వర్షాకాలం వస్తే మనుషులు వెళ్లడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలు పరిష్కారించాలని సర్పంచ్ ని, సెక్రటరీని అధికార నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రజలను ఓట్ల కోసమే ఉపయోగించు కుంటున్నారని తర్వాత వారి సమస్యలను గాలి వదిలేస్తున్నారని ఆయన అన్నారు.వీరు నివాస ప్రాంతం చూస్తే మానవ హక్కుల హరించే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యపై మండల అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని తాగునీరు, రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దిద్దే నాగేశ్వరావు బాధితులు తాటిపర్తిగంగ, తాటిపర్తి మంగ, టి చిన్ని, చిన్నారి, టి చిన్నారావు, టీ బుల్లియ్య టి రాముడు టి సజీవ కుమారి, టి దుర్గా, టి మహంకాళి, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి దారి మళ్లింపు

### భక్తులు అసౌకర్యానికి గురికావద్దు..
### ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 29**
మండలంలో లొల్ల గ్రామం సమీపంలో సైఫాన్ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్య ఆర్ అండ్ బి రోడ్డును తొలగించి పైప్లైన్లు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డును క్లోజ్ చేయడమైనది. శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికివచ్చే భక్తులు బొబ్బర్లంక మీదుగా వాడపల్లి వచ్చే భక్తులు ట్రాఫిక్ ను ధవలేశ్వరం వేమగిరి మీదుగా రావులపాలెం వైపు మళ్లించడ అయినది. కావున కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరం నుండి వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ మళ్లింపు నేపథ్యంలో ధవలేశ్వరం, వేమగిరి వయా రావులపాలెం మీదుగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రావాలని ఆత్రేయ పురం ఎస్ఐ రాము తెలిపారు.



## అర్జీల విషయంలో జాప్యం చేసిన వారిని

# ఉపేక్షించేది లేదు

### - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 29:**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిష్కారం కాని వాటి విషయంలో ప్రత్యక్షంగా ఆయా వ్యక్తులు, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్ట ర్ క్యాంప్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ పై ప్రజా సమస్యల పరిష్కర స్థాయిపై వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీ దారులతో, అధికారులతో కలెక్టర్ వ్యక్తిగతంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కారం అయ్యే వాటి విషయంలో ఖచ్చితత్వం, జవాబుదారీతనం కలిగి ఉండాలని ఆదేశించారు. ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసే వారి విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. ప్రజలకి ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 మీ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలన్నారు.





# యోగాతో మానసిక ప్రశాంతత



**ఆలమూరు, పెన్ పవర్,మే 29 :**
యోగాతో శ్వాస, శక్తి, ప్రశాంత కలుగుతుందని ఎంపీడీవో ఏ రాజు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రమైన ఆలమూరులో కాపు కళ్యాణ మండపం నందు రైతులతో యోగాంధ్ర డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా యోగ ట్రైనింగ్ టీచర్ ధర్మాజీ రైతులకు యోగ పై అవగాహన కల్పించి వివిధ రకాల యోగాసనాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఒత్తిడికి గురవుతారని ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.యోగా మనిషి జీవితంలో ఒక భాగం కావాలని,సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని తెలిపారు. యోగా సాధనలో మానసిక సమస్యలు, శారీరక రుగ్మతం నుంచి విముక్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, ఏవో లక్ష్మీ లావణ్య, సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రంథాలయ సంస్థ

# ఉద్యోగుల బదిలీలు

### జెసి రాహుల్ మీనా



**కాకినాడ.పెన్ పవర్ మే 29 :**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదిలీల్లో భాగంగా గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ రాహుల్ మీనా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీ దరఖాస్తులు పరిశీలించి ఐదు సంవత్సరాల నిండిన ఉద్యోగులను, వివిధ కారణాల చేత రిక్వెస్ట్ బదిలీలు కోరిన 15 మంది ఉద్యోగులను వారు ఎంచుకున్న ఆప్షన్ల ప్రకారం ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులు బదిలీ కాబడిన ప్రదేశంలో గ్రంథాలయాల అభివృద్ధికి తగిన కృషి చేయాలన్నారు.తమ పరిధిలోని గ్రంథాలయ సెస్ వసూలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జేసీ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు.అనంతరం ఆయన చేతులు మీదుగా బదిలీ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్,ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టీ. జయకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం





అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధిలో యోగ కార్యక్రమం నిర్వహించారు. రాజవరం ప్రాథమిక పాఠశాల, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం పెనుమత్స వెంకటరాజు, యోగా శిక్షణ ఇచ్చారు. దేవదయశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల తో ఐదు రోజులు పాటు జరుగుతాయని ఉదయం 7:30 గంటలకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.

## ఏజెన్సీ డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ

# పోస్టులు భర్తీ చేయాలి

వి.ఆర్.పురం పెన్.పవర్.మే 29

ఓడ దాటే దాకా ఓడ మల్లయ్య దాటగానే బోడి మల్లయ్య అన్నట్లుగా ప్రస్తుతం మెగా డీఎస్సీ విషయంలో ఆదివాసి నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరించటం సిగ్గుచేటని,ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని మాట తప్పకుండా జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి ప్రత్యేక చట్టం చేసి ప్రస్తుతం నిర్వహించే మెగా డీఎస్సీ నుంచి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ ద్వారా భర్తీ చేసి ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంపచోడవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.మండలంలోని రేఖపల్లి రాజుపేట వడ్డిగూడెం సచివాలయాల ముందు గురువారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయం అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన



సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలకు అన్యాయం జరిగే విధానాలను పాలక ప్రభుత్వాలు అవలంబించడం సరైనది కాదని సవతి తల్లి ప్రేమను చూపుతూ ఓట్ల కోసం అబద్ధాలు ఆడుతూ గెలిచిన తర్వాత వారి జీవితాలతో చెలగాట మాడితే చూస్తూ ఊరుకోమని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఇలానే వ్యవహరిస్తే సచివాలయాలతో మొదలైన ఉద్యమం ఉవ్వెత్తు ఉద్యమంగా మారుతుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ నాయకులు మాజీ సర్పంచ్ తుర్రం బాబురావు,సోయం చినబాబు,సున్నం రాజు,పోడియం శ్రీరామ్మూర్తి,చిక్కాల రామారావు,కుంజాకన్నయ్య,సోడి మల్లయ్య,ఆత్మకూరి కాంతారావు,బీరబోయిన గౌతం, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా బోధనకు ప్రభుత్వం కృషి

## జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ మమ్మీ



మండపేట. పెన్ పవర్. మే 29 :

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ మమ్మీ అన్నారు. మండలంలోని పాఠశాలల పరిశీలనకు వచ్చిన సందర్భంగా గురువారం తాపేశ్వరం హైస్కూల్, పట్టణంలోని శ్రీ గౌతమి మున్సిపల్ హైస్కూల్లోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రమండలి స్టాక్ పాయింట్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ను పరిశీలించారు. మండలానికి వచ్చిన స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు చేసారు. తాపేశ్వరం హైస్కూల్లో జరుగుతున్న ప్లే ఫీల్డ్ పనులను పరిశీలించారు. అనంతరం కేశవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మమ్మీ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవసరమైన బుక్స్ స్టడీ మెటీరియల్ ఇతర సామాగ్రి అన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఎ.ఎల్.సి కోఆర్డినేటర్ డి. రమేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారులు నాయుడు రామచంద్రరావు, చింతా సోమిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆర్.ఎం.టి లు శేషారావు, నారాయణరావు, ఓ.వెంకటలక్ష్మి, రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇదిమంచి ప్రభుత్వమే అయితే

# ప్రజలకు మంచే చేస్తుందా..



### నేను సైతం టీం"కె.విష్ణు మూర్తి

కొత్తపేట, పెన్ పవర్ మే29 :

భర్తను కోల్పోయిన భార్యలకు అండగా ఉన్నామనే నేటి ప్రభుత్వం ఇచ్చిన గొప్ప భరోషా ఎన్టీఆర్ భరోషా అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం "నేను సైతం అవినీతిపై పోరాటానికి సిద్ధం టీం"సభ్యులు కుడుపూడి విష్ణు మూర్తి అన్నారు.ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి భర్తలు కోల్పోయి ఒంటరి మహిళలు గత ప్రభుత్వం నుండి నేటి కూటమి ప్రభుత్వంవరకు ఎన్నిసార్లు కాళ్లు ఆరిగేలా తిరిగినా ఆ ఒంటరి మహిళల కన్నీరు తుడవాలి అనే ఆలోచన కలగిన ప్రభుత్వం లేదు, నాయకులు లేరు, పాలకులు లేరు, ముఖ్యంగా ప్రజలు కట్టే పన్నులుతో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులకు లేరు ఇదిమంచి ప్రభుత్వం అయితే ప్రజలకు మంచే చేస్తుంది కానీ కొంతమంది అధికారులు,నాయకులు,పాలకుల వలన ప్రజల్ని ముంచే ప్రభుత్వం అవుతుందా! అనే ప్రశ్న ఆ ప్రజలే ఎన్నుకున్నప్రభుత్వం తెల్సుకోవాలి. కనీసం ఈ ఒకటో తేదీకి అయినా ఆ ఒంటరి మహిళలకు శుభవార్త గా పెన్షన్ వస్తుందా లేక టెంక్షన్ మాత్రమే మిగులుతుందా అనేది నేటి ప్రభుత్వమే తెలుసుకోవాలి, కూపన్లు ఇచ్చి కుక్కర్లు ఎలాగూ ఇవ్వలేకపోతున్నారు, మాటి ఇచ్చిన ఆ నాయకులు మరి ఆ ఒంటరి మహిళలు అంటే అంత హీనంగా చూస్తున్నారు ఎందుకు, తినడానికి తిండి లేక కనిపెంచిన బిడ్డలు కూడా తిండి పెట్టడానికి ముందుకు రాక, ప్రభుత్వం కూడా పట్టించు కోక మరి ఆ ఒంటరి మహిళ బ్రతికేదెలా,ఎవరిది లోపం ఎవరిది నిర్లక్ష్యం, ఇప్పటివరకు కాలయాపన ఎవరిది అనేది చిక్కుప్రశ్నగా మిగులు పోతుందని ఇప్పటికైనా న్యాయం జరుగుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## సైనిక్ సంక్షేమ నిధి విరాళాలు

## ఆర్థిక భరోసా కల్పించే విధంగా

# చర్యలు తీసుకుంటాం

### - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 29:

జిల్లాలో సైనిక్ సంక్షేమ నిధికి వొచ్చిన విరాళాలు ఇచ్చి సైనికులు, వారి కుటుంబాల ఆర్థిక భరోసా, సంక్షేమ భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పిడి, డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల గ్రూపులు అందించిన 6,37,790 రూపాయలు చెక్కును జిల్లా కలెక్టర్, ఎస్పీ వారి చేతుల మీదుగా సైనిక్ వెల్ఫేర్ అధికారికి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పోరాడిన సైనికుల కోసం సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా స్వచ్ఛందంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం సహాయక సంఘాలు సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కి విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ విషయంలో వారు ఎందరికో స్ఫూర్తి, ఆదర్శం అన్నారు. ఎస్పీ డి.నరసింహా కిషోర్ మాట్లాడుతూ సైనిక్ సంక్షేమ నిధి ద్వారా సేకరించిన నిధులు మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు, వికలాంగులైన మాజీ సైనికులు, రక్షణ సిబ్బంది కుటుంబాల సంక్షేమం, పునరావాసం కోసం ఏర్పాటు చేయబడిన నిధి అన్నారు. ఈ నిధి ద్వారా వారి కోసం వివిధ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అమలు చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, సైనిక్ సంక్షేమ అధికారి సహాయ సంచాలకులు డాక్టర్ సత్యకుమార్, డిపిఎం బి.హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాకలంక పంచాయతీ కార్యదర్శిగా

# శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ

ఏలూరు పెన్ పవర్ మే 29:

ఏలూరు జిల్లా ఏలూరు మండలం గుడివాక లంక పంచాయతీ కార్యదర్శి గా శ్రీరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వట్లూరు, చాటపర్రు గ్రామపంచాయతీలలో సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదోన్నతిపై గుడివాక లంక గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ, ఆదేశాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలు పంచాయతీల కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరాం ను అభినందించారు. పెదపాడు మండలం వట్లూరు పంచాయతీ కార్యదర్శి మేకా శ్రీనివాస్, పెదపాడు పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పెదవేగి మండలం కొండలరావు పాలెం కార్యదర్శి కె. శ్రీనివాసరావు, జగన్నాథపురం కార్యదర్శి హరీష్, శ్రీరాంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ లావణ్య, చాటపర్రు పంచాయతీ క్లర్కు సాంబ, శ్రీరామ్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పదోన్నతి తనపై బాధ్యతల భారం మోపిందని, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామ నాయకులు మల్లు, గ్రామ కమిటీ సిబ్బంది, సచివాలయం నెంబర్ల సహకారంతో బాధ్యతా యుతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.



## ఘనంగా పరమ ధార్మికురాలు

## రాణి అహల్యాబాయి జయంతి వేడుక

### బిజెపి జిల్లా అధ్యక్షులు అయినం పూడి శ్రీదేవి నివాళ్ళ



పెనుమంట్ర,పెన్ పవర్,మే-29:

మండలం లో పెదమల్లం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో రాణి అహల్యాబాయి జయంతి మండల అధ్యక్షులు నేదునూరి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి , ముఖ్య వక్తగా కృష్ణా జిల్లా బిజెపి ఇన్చార్జి, పాలకొల్లు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కబర్ధీ మాట్లాడుతూ రాణి అహల్యాబాయి 18వ శతాబ్దంలో రాజ్యపాలన చేసి ఆనాటి మొఘల్ పాలనలో స్త్రీలకు ఉన్న అసమానతలను తొలగించి, మరణించిన భర్తల ఆస్తులలో భార్యలకు సమాన హక్కులు, వైధవ్యం పొందిన స్త్రీలకు దత్తత తీసుకొనే హక్కును కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా కాశీ విశ్వేశ్వరుని ఆలయం, పూరీ, గయ, ప్రయాగ మొదలైన ఆలయాలను పునః నిర్మాణం చేసిన కారణజన్మురాలు అని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ అఖండ భారత దేశం లో ప్రసిద్ధి పొందిన ఏ దేవాలయం దర్శించినా అక్కడ రాణి అహల్యాబాయి జీర్ణోద్ధరణ చేయించారనో, రహదారి బాగు బాగు చేయించారనో, సత్రాలు కట్టించారనో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు గన్నేపల్లి పుల్లాజీ, మాజీ అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అందే బసవ గణపతి, హరి శివరామకృష్ణ, వేండ్ర సిద్దయ్య, రామిశెట్టి రామచంద్రరావు, కోమటి సుబ్రహ్మణ్యం, చెల్లుబోయిన ఉమా మహేశ్వరరావు, కాజ సర్వేశ్వరరావు, గుబ్బల బేబి, కుక్కల కళావతి,నెక్కంటి లక్ష్మణరావు, వెంకట శర్మ, అడ్డాల శివయ్య, ముత్యాల వెంకట్రాయుడు, పొదల సుమన్, పెదమల్లం గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# కుంగ్-పూపై శిక్షణ



పెనుమంట్ర,పెన్ పవర్, మే-29:

మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విశ్రాంతి ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి. సువర్ణ పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఇంగ్లీష్ మోరల్ స్టోరీస్ చెప్పారని గ్రంథ పాలకుడు పి.టి.ఎస్ కుమార్ శనివారం తెలిపారు. అదేవిధంగా న్యూ మాక్స్ కుంగ్-పూ మాస్టర్ యమ్. మణికుమార్ పిల్లలకు న్యూ మాక్స్ కుంగ్-పూ నేర్పించారన్నారు. చదవడం అంటే మాకు ఎంతో ఇష్టం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కథలు పుస్తకాలు చదవడం నేర్పించామన్నారు. ఈ గ్రంథాలయంలో పిల్లలు చదరంగం,కారమ్ బోర్డు ఆడడం జరిగినన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో యమ్ సత్యనారాయణ, టి రాహుల్, డి. జశ్వంత్ అమర్ రెడ్డి, కె కార్తికేయ, యస్ నాగ చైతన్య, పి. బాల ఆదిత్య, కె. తరుణ్,ఎ. ప్రియ, కె.వాసు, వై. నిహాల్, యమ్.డి. కలీమ్, వి హర్ధిక్, జి సూర్య, కె భవ్య శ్రీ సాయి లక్ష్మీ తదితర పిల్లలు పాల్గొనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంధాలయ సిబ్బంది కలిసి నిర్వహించడం జరిగిందన్నారు.

# 31న కళాకారుల సంఘ సభ

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 29:

రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 156 వ నెలవారీ సభా కార్యక్రమం స్థానిక నంది బొమ్మ కూడలి విఘ్నేశ్వర రామాలయం ప్రాంగణంలో ఈనెల 31వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాసా బాబూ రావు గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికుల బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎన్. దుర్గ, మధుమందేశ్వర్ దంపతులకు గౌరవ అభినందన సత్కారం, భజన గురువు కొమ్మరకు చెందిన ఆవుల కొండలరావు కు కళా సత్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఇరగవరానికి చెందిన కడలి సత్యనారాయణకు ఉత్తమ ఉద్యోగ సేవా పురస్కారం అందజేస్తారు. మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుంటున్న సీనియర్ హరికథా కళాకారిణి నడింపల్లి విజయలక్ష్మి కి ఆర్థిక సత్కారం నిర్వహిస్తున్నట్టు వివరించారు.

## ఆరవ రోజు ఇంజినీరింగ్

# కార్మికుల సమ్మె

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**మండపేట. పెన్ పవర్. మే 29 :**
తమ సమస్యల పరిష్కారానికి మండపేట పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగం ఔట్ సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె 6వ రోజుకు చేరింది. స్థానిక బురుగుంట చెరువు వాటర్ ట్యాంక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వరకు ర్యాలీగా వెళ్ళి




మెయిన్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పట్టణ ప్రజలందరికీ త్రాగునీరు అందిస్తున్న తమ జీవితాల్లో కన్నీళ్లు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణమంతా వెలుగులు పంచె తమకు చీకట్లు మాత్రమె మిగిలాయని అన్నారు. ప్రభుత్వం తమపై కనికరం చూపాలని వేడుకున్నారు. తమ వేతనాలు పెంచాలని కోరారు. కార్మికులుగా అనేక సమస్యలతో సతమతమవుతున్న తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పాలపర్తి సుబ్బరాజు, సవరపు సంతోష్, మత్తాల రమేష్, తలాటి వెంకన్న, పిట్టా ప్రవీణ్, గంటి నవీన్ కుమార్, వాసంశెట్టి వాసు, కప్పల సురేంద్ర, కప్పల అన్నవరం, మందపాటి గన్నియ్య, కొండేపూడి వెంకటేశ్వరులు, గుండుపల్లి ప్రసాద్, సైనాల భాస్కరరావు, టెకి వెంకన్న, బాలరాజు, సురేష్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

## సరైన విత్తనాలు ఎంపికతోనే

# అధిక దిగుబడులు

### డా. పి వినయలక్ష్మి, రైతులకు అవగాహన కార్యక్రమం

**పెనుమంట్ర, పెన్ పవర్, మే-29:**
వరి విత్తనాలను సరైన ఎంపిక చేసుకొని రైతులు అధిక దిగుబడును సాధించాలని ఉండి కె.వి.కె శాస్త్రవేత్త డా. పి.వినయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని ఆలమూరు గ్రామ సచివాలయం వద్ద వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ ప్రారంభం జరుగుతున్నది కనుక రైతులందరూ సరైన విత్తనాలను ఎంపిక చేసుకుని మంచి దిగుబడి సాధించాలని తెలియజేశారు. మినీ కిట్ వెరైటీలు గురించి మరియు ముంపుకు తట్టుకునే రకాల గురించి వివరించడం జరిగింది. మరియు వరిలో వచ్చేటటువంటి పురుగులు తెగుళ్ల యాజమాన్యం అలాగే ఎరువుల యాజమాన్యం గురించి క్షుణ్ణంగా రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పరిశోధన స్థానం పెదవేగి నుండి డాక్టర్ ఎంవి ప్రసాద్ మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో మెరకగా ఉన్నటువంటి పొలాలలో అలాగే ఆసక్తి రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీలు వినియోగించుకుని తద్వారా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని వివరించారు. కె.వి.కె ఉండి ఫిషరీష్



శాస్త్రవేత్త అయిన డా. ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ చేపల పెంపకంలో మరియు రొయ్యల పెంపకంలో ఉన్నటువంటి సందేహాలను రైతులకు నివృత్తి చేసారు. మార్టేరు పశుసంవర్ధక శాఖ ఏడిఏ కే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ గురించి మరియు వారి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఏ జోషిలా, పెనుమంట్ర వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెలగల బుల్లి రామిరెడ్డి, వెటర్నరీ డా. జి లక్ష్మి, ఆలమూరు గ్రామ నాయకులు గుర్రి శంకరం ,కడలి ఏడుకొండలు, తేతలి వెంకటరామారెడ్డి, ఓడూరు లక్ష్మీపతి కలిదిండి వెంకటరామరాజు తదితర రైతులు కౌలు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి కుటుంబ సభ్యులకు వర్తక సంఘం ఆర్థిక సహకారం



**కాజులూరు, పెన్ పవర్,మే 29:**
మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన కొలిశెట్టి స్వామి ఇటీవల మృతి చెందారు. ఈనేపథ్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్, మండల వర్తక సంఘం సభ్యుడు కొల్లుశెట్టి సత్యం (పాలావు సెంటర్ స్వామి) కుటుంబ సభ్యులకు వర్తక సంఘం ఆర్థిక సహకారం అందజేసారు. బిర్యాని సెంటర్ స్వామి గత శనివారం రాత్రి కరప మండలం గొర్రిపూడి తుల్యభాగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం తెలిసిందే. గురువారం వర్తక సంఘం నాయకులు కొప్పుశెట్టి లక్ష్మీనారాయణ, ఆకుల బాబి,కొల్లుశెటి బాబి,నాగు, బిరుదా రవి,గొల్లపల్లి చిన్నా,గుండా రాంబాబు,బిరుదా త్రిమూర్తులు తదితరులు పరామర్శించి సంఘం తరపున రూ.10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రేషన్ సక్రమంగా ఇవ్వండి

### తహాశిల్దార్ హెచ్చరిక

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే29:**
రేషన్ పంపిణీలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మార్వో సునీల్ కుమార్ రేషన్ డీలర్ల ను హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లు సరుకులను సక్రమంగా ప్రజలకు అందించాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన డీలర్లతో సమావేశం నిర్వహించారు. డీలర్లు ఉదయం, సాయంత్రం రెండు పూటలా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని తెలిపారు. పట్టణంలో రేషన్ కార్డు దారులకు దూరంగా ఉండే డి పోలను వారికి సమీపంలో ఉండేలా చూసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఓటి అన్నపూర్ణ, సినియర్ అసిస్టెంట్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## రైల్వే సమస్యల పరిష్కరించాలని

# జీఎంకు వినతి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 29:**
తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిధిలో ఉన్న రైల్వే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సికింద్రాబాద్లోని రైల్వే జీఎంకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను, డీజీఎం మల్లాది శ్రీనివాస్, ఉదయకాంత్ ను ఎమ్మెల్యే శ్రీనివాస్ తో పాటు



జెడ్ ఆర్ యు సి సి సభ్యుడు రవి అగర్వాల్ కలిశారు. మూడవ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఎల్ సి. నెంబర్ 374 రైల్వే క్రాసింగ్ పై రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం నిధు లు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గం లోని ఐదు రైల్వే క్రాసింగ్స్, ఒక అండర్ పాస్ నిర్మాణం నిమిత్తం అనుమతి కోరారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం క్రింద నిధులు మంజూరు చేయాలని అన్నారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో వివిధ సూపర్ ఫాస్ట్ రైళ్ళతోపాటు వందే భారత్ రైలు కూడా ఆపాలని వినతి పత్రంలో కోరారు.

## డిఐపీఆర్వో జిల్లా విభాగం ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ యోగ దినోత్సవం-2025



**కాకినాడ.పెన్ పవర్ మే 29 :**
అంతర్జాతీయ యోగ దినోత్సవం-2025 పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, కాకినాడ వారి సూచనల మేరకు సమాచార పౌర సంబంధ శాఖ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకూ స్థానిక రాజాటాంక్ ఆవరణలో జిల్లా రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో ఉదయం 7-30 గంటల నుండి 8-30 గంటల వరకూ కాకినాడ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు వారం రోజులు యోగ, ప్రణాయామ ప్రక్రియలలో శిక్షణా కార్యక్రమం నాల్గోవ రోజు ఆయుష్ యోగ గురు రామా పల్లవి గారి శిక్షణలో నాల్గోవ రోజు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## భారత ప్రభుత్వ సెన్సస్ డైరెక్టరేట్,

# జెఎన్టీయూకెల మధ్య ఎంఓయు

**కాకినాడ.పెన్ పవర్ మే 29 :**
జెఎన్టీయూకె ప్రాంగణంలో గురువారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు భారత ప్రభుత్వ సెన్సస్ డైరెక్టరేట్ , జెఎన్ టీయూకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్ టీయూకె నుండి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె. ప్రసాద్,రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డీ ప్రొ. డి. కోటేశ్వరరావు విచ్చేయగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ హెచ్. భారతి హెూల్లికేరి, కేంద్ర ప్రభుత్వ హెూమ్ అఫైర్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ శ్రీ శరుమార్, సెన్సస్ ఆపరేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. సుప్రసన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎంఓయు ద్వారా జెఎన్ టీయూకె లోని ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్ (ఐఆర్)లో సెంటర్ ఫర్ సెన్సస్ మైక్రో-డేటా రీసెర్చ్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సెంటర్ కు యూసిఎన్డి వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ. జీఎస్ఆఆర్. దీక్షితులు నోడల్ ఆఫీసర్ గా నియమింపబడ్డారన్నారు. జెఎన్ టీయూకె యూనివర్శిటీ ఇది ఒక మంచి అవకాశమని, సమాజంలోని ప్రజల ఆర్థిక, సామాజిక నేపథ్యాన్ని అర్థం చేసుకునేందుకు సెన్సస్ డేటా ఉపయోగపడుతుందన్నారు. ఈ డేటా రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్ఈ)





మ్యాథమెటిక్స్ అధ్యాపకులు మరింత మెరుగ్గా పరిశోధనలు చేయడం, సమాచారాన్ని విశ్లేషించడంతో పాటు సరికొత్త ఆల్గోరిథమ్స్ రూపకల్పన చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ కు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ హెచ్.భారతి హెూలికేరీ, మాట్లాడుతూ జెఎన్టీయూ యూనివర్శిటీతో కలిసి ఎంఓయు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భారతదేశంలో 2012 నుండి సెన్సస్ డైరెక్టరేట్ అధ్వర్యంలో రీసెర్స్ సెంటర్శ్ను ఏర్పాటుచేయడం జరుగుతుందని, ఇప్పటివరకు చేతులో 51 రీసెర్చ్ సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేఎన్టియుకే లో ఏర్పాటు చేసిన రీసెర్చ్ సెంటర్ మొత్తం మూడు రీసెర్చ్ సెంటర్లు ఉన్నాయన్నారు. భారతదేశంలో 1872 తొలి జన గణన చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయి జన గణన 1881వ సంవత్సరంలో చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1951వ సంవత్సరంలో తొలి జన గణన చేపట్టినట్లు వివరించారు. ప్రతీ పది సంవత్సరాలకు ఒకసారి చేపట్టే జనగణనను ఇప్పటివరకు 15 సార్లు చేపట్టానున్నారు. దేశంలో 2011లో చివరిసారిగా జనగణన చేశామని, కరోనా కారణంగా 16వ జనగణనను చేపట్టలేదన్నారు. త్వరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని 16వ జనగణనను ప్రారంభిస్తామన్నారు.

అనంతరం ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీమతి హెచ్. భారతి హెూలికేరీ, ఐఏఎస్ ఎంఓయుపై సంతకాలు చేసి ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ ప్రసాద్ అధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తదుపరి ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్ (ఐఆర్ )లో ఏర్పాటుచేసిన సెంటర్ ఫర్ సెన్సస్ మైక్రో-డేటా రీసెర్చ్ కేంద్రాన్ని అతిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రొ.జి. విసురత్నం, ప్రొవి. రవీంద్ర, ప్రొబి. బాలకృష్ణ, ప్రొ. ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్, ప్రొ.జి. పద్మజారాణి, ప్రొ.పి.స్వర్ణవమాడి, పా.ఎన్.బాలాజీ, ప్రొ.పి. గోపాలకృష్ణ, యుసిషన్ ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్ రావు, యుసిషన్ వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్, దీక్షితులు, మాజీ ఉపరులసరులు ప్రొ. ఎస్. శ్రీనివాసకుమార్, ప్రొ. కె. పద్మరాజు, ప్రొ.ఆర్.శ్రీనివాసరావు, న్యూఢిల్లీలోని సెన్సస్ డైరెక్టరేట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ గుర్విందర్ సింగ్, సెన్సస్ డైరెక్టరేట్ హెూమ్ అఫైర్స్ సిబ్బంది శివమ్ కుమార్, పి. వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పశు దాణా పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్,మే 29 :**
మండల కేంద్రమైన ఆలమూరులో పశు వైద్యశాల నందు గురువారం పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ ఎల్ అనిత ఆధ్వర్యంలో రాయితీపై పశు దాణా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు 50% రాయితీతో పశువుల దాణాను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం ప్రోటీన్ కలిగిన ఈ దాణాను తొలిసారిగా అందిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు రాయితీపై దాణా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నాణ్యమైన దాణా అందించడం వల్ల పాడి పశువులకు ఆరోగ్యంతో పాటు పాల ఉత్పత్తి కూడా పెరుగుతుందని ఆమె తెలిపారు. మండలంలో మొత్తం 24 మెట్రిక్ టన్నుల దాణాను పంపిణీ చేశామన్నారు. నేటితో ఈ దాణా పంపిణీ ప్రక్రియ ముగిసిందఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు ఈదల రాంబాబు, వంటిపల్లి సతీష్,ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, కేతా రాంబాబు,ఎంపిటిసి గంగుల నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం కలిసిన బిజెపి నేతలు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 29:**
ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను గురువారం పలువురు బిజెపి నేతలు కలిశారు. రాష్ట్రంలో, జిల్లాలో పార్టీ పరిస్థితులను సీఎంకు నాయకులు వివరించారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ను అధికార నివాసం లో బిజెపి రాష్ట్ర నాయకురాలు శరణాల మాలతి రాణి, ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి వెంకట రామారావు, నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వర రావు తదితరులు కలిశారు. అదేవిధంగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందనరావు ను కూడా ఢిల్లీలో ఆయన నివాసంలో కలిశారు.

## నీటి ప్రమాదాల నివారణకు చర్యలు

### రేషన్ షాపులు తనిఖీలు.. తహశీల్దార్ జి.ఆర్.ఠాగూర్

**కాజులూరు, పెన్ పవర్,మే 29:**
మండల పరిధిలోని గ్రామాల్లో పంట కాలువలు,డ్రైయిన్లు,చెరువుల వద్ద ఉన్న ప్రమాధ స్థలాలు ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కాజులూరు మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ వీఆర్వో లను ఆదేశించారు.గురువారం మండలంలోని పలు గ్రామాల్లో తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ పలు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా కాజులూరులో ఆయన మాట్లాడుతూ ఇటీవల గోదావరిలో పలు ప్రమాదాలు జరగడంతో ముందస్తు చర్యల్లో భాగంగా, గ్రామాల్లో పంట కాలువలు, డ్రైయిన్లు, చెరువుల వద్ద ఉన్న ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, హెచ్చరికలు తెలిపే విధంగా ఫ్లెక్సీ బోర్డు లను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను, రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు.ఈ విషయంలో గ్రామస్తులు సహకారం అందించి సంఘటనా స్థలాలు గుర్తించినట్లయితే ప్రమాదాలు నివారించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు.జూన్ 1వ తేదీ నుంచి రేషన్ బియ్యం చౌక దుకాణాల్లో పంపిణీ చేయడం పై తహసిల్దార్ బృందం కుయ్యేరు,కాజులూరు, దుగ్గుదుర్రు, తదితర గ్రామాలల్లో పర్యటించి రేషన్ షాపులు తనిఖీలు నిర్వహించారు.రేషన్ పంపిణీ పై డీలర్లకు తహసిల్దార్ అవగాహన కల్పించారు.రేషన్ షాపు కు వచ్చిన కస్టమర్లతోఎలా వ్యవహరించాలో సూచించారు.వృద్దులకు,అంధులకు రేషన్ షాపు డీలర్లే స్వయంగా రేషన్ సరుకులు వారి ఇళ్లకు చేరవేసే బాధ్యత డీలర్లదే అన్నారు.1వ తేదీ నుంచి జూన్ 15 వరకు రేషన్ షాపు తెరిచే ఉండాలని హెచ్చరించారు.అలాగే ఆదివారం కూడా చౌక దుకాణం తెరిచి ప్రజలకు అందు బాటులో ఉండాలని సూచించారు.



ఎవరైనా రేషన్ సరుకులు వద్దు అనుకుంటే వివరాలు సేకరించాలన్నారు.కార్డు దారులకు రేషన్ అందక పోయినా, ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతీ ఒక్కరూ జూన్ 1 నుంచి రేషన్ షాపు లో ప్రభుత్వ చౌక బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలు నమ్మరాదని తహసిల్దార్ ఠాగూర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.వేగేశ్వర రావు, ఎంఎస్ వో అనీల్, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు,వీఆర్వో లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాతలు అధ్యాపకులే

# డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్





**కాకినాడ. పెన్ పవర్ మే 29 :**
ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు(ఎఫ్.డి.పి)ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో జరిగింది. రాష్ట్రంలో గల 34 డిగ్రీ, పీజీ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు.సబ్జెక్టుల వారిగా రెండు విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మలివిడతలో మేనేజ్మెంట్ ,ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అధ్యాపకులకు ఏడు రోజులు పాటు ఎఫ్ డి పి నిర్వహించారు. ఎఫ్ డి పి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులని అన్నారు. కొత్త మార్గాలు అన్వేషించడం కోసం, భావ వినిమయాల కోసం ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఆదిత్య కళాశాలలలో డిగ్రీలో చేరిన మొదటి రోజు నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని , ఇంగ్లీష్ కమ్యూనికేషన్, అర్థమెటిక్ ,రీజనింగ్ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. విద్యార్థులను నైపుణ్యాలు గల విద్యార్థులుగా తీర్చిదిగ్రాని ఈ విధమైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయని తెలిపారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సందర్భంగా అధ్యాపకులు నవభారత నిర్మాతలని అన్నారు.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో డిగ్రీ సిలబస్ తో పాటు, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నిపుణులచే ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసామని అన్నారు. ఎఫ్ డి పి లో పాల్గొన్న అధ్యాపకులంతా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సబ్జెక్టు డీన్స్ ను, ప్రముఖ వక్తలను డాక్టర్ నాయుడు సన్మానించారు.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు డీన్స్, శాఖాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఆంధ్ర వనవాసి ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

**106 మందికి వైద్య సేవలు**

**గంగవరం, పెన్ పవర్ ,మే 29:**
మండలంలోని మోహనాపురంలో ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అన్ని రకముల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైన వారిని విశాఖపట్నం తీసుకెళ్లి ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తమకు సహకారం అందించినట్లయితే మరిన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# శిథిలావస్థలో సూర్యారావుపేట కాలువ వంతెన

### ఓఎన్జిసి కార్యకలాపాలలే కారణం.. ప్రయాణికులు ప్రమాదపుటంచున ప్రయాణం

### భయబ్రాంతులలో గ్రామ ప్రజలు... పట్టించుకోని ఆ శాఖ అధికారులు





**ఆలమూరు, పెన్ పవర్,మే29 :**
మండలంలోని చింతలూరు నుండి సూర్యారావుపేట వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో ఉన్న ప్రధాన కాలువ పై నిర్మించి ఉన్న వంతెన ఇటీవల ఓఎన్జిసి కార్యకలాపాలతో శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 1000 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామానికి ఇదే ప్రధాన రహదారి ఉంది. ఈ మార్గం ద్వారానే నిత్యం గ్రామస్తులంతా ప్రయాణిస్తూ వారి వారి పనులు ముగించుకొంటూ ఉంటారు. ఈ క్రమంలో ఓఎన్జిసి కార్యకలాపాలకు శిథిలావస్థకు చేరిన ఆ వంతెన మీదుగా ప్రయాణం సాగించాలంటే వారంతా బయందోళనకు గురవుతున్నారు. దీనిపై ఆ గ్రామస్తులు ఓఎన్జిసి కి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి ఆ వంతెనను వెంటనే పునర్నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంగా కోరుచున్నారు. నిత్యం ఏదో ఒక సమయంలో ఓఎన్జిసికి చెందిన భారీ వాహనాలు తమ రిగ్గు వద్దకు వెళ్లి రావడం జరుగుతూనే ఉండడంతో వంతెన ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళనకు గ్రామస్తులు గురవుతున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వంతెనను వేగవంతంగా నిర్మించి అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### భారీ వాహనాలు నిత్యం రాకపోకలు

ఓఎన్జిసి భారీ వాహనాలు నిత్యం ఈ వంతెనపై ప్రయాణిస్తాయి. దీనితో వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇది అత్యంత ఆవశ్యకతతో కూడిన గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిలో వంతెనగా ఉంది. దీనిపై ఓఎన్జిసి అధికారులకు వినతులు గ్రామస్తులు అందజేయడం జరిగిన సంస్థ స్పందించలేదు. ఇకనైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మా గ్రామానికి వెళ్లే రహదారిని, వంతెనను నూతనంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.



కాల జయరాజు
సూర్యరావుపేట
ఆలమూరు మండలం

### వంతెన ఏ సమయంలోనైనా కూలిపోవచ్చు

భారీ వాహనాల రాకపోకలు ఆగలేనందున ఏ సమయంలో నైనా ఆ వంతెన కూలిపోవచ్చు. నిత్యం గ్రామస్తులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వంతెన వద్దకు చేరుకునేసరికి భయాందోళన చెందుతున్నాం. ఇదంతా ఓఎన్జిసి కార్యకలాపాలతోనే వంతెన శిథిలావస్థకు చేరింది. కనుక ఆ సంస్థ స్పందించి వంతెనతో పాటు ప్రధాన రహదారిని పునర్నిర్మించి తమ సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షమున ఓఎన్జిసి రిగ్గు ఎదుట గ్రామస్తులంతా బయటాయించి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.



కాలా ప్రసాద్
సూర్యరావుపేట
ఆలమూరు మండలం

# వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం

# రూ.1,34,04,176

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 29**

కోనసీమ తిరుమల క్షేత్రం వాడపల్లి లో శ్రీదేవి భూదేవి సమేతంగా కొలువై యున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా వస్తున్నారు. ఏడుశనివారల వెంకన్నను దర్శించుకుంటే ఏడేడు జన్మల పుణ్యఫలం, అనే నానుడి, శనివారమే కాకుండా మిగతా రోజుల్లో స్వామివారి







దర్శనానికి తండోపతండాలుగా భక్తుల తరలివచ్చి స్వామివారి ఏడువారాల నోము నోచుకుంటున్నారు. గురువారం స్వామివారి హుండీ ఆదాయం లెక్కింపు అధికారుల సమక్షంలో ప్రారంభించారు.రాజమండ్రి తనిఖీ దారులు టీ వీఎస్ ఆర్ ప్రసాద్, గోపాలపురం దేవాలయం బి కిరణ్ కుమార్, ఆత్రేయపురం దేవాలయం బి. నరేంద్ర కుమార్, ఆలయ ప్రధాన హుండీల నుండి నగదు .1,11,60,745 రూ, అన్నప్రసాదం హుండీల నుండి నగదు .20,43,431 రూ,ఒక భక్తురాలు నిలువు దోపిడి ద్వారా బంగారం 104 గ్రాములు ,మిగత భక్తులు ద్వారా 8 గ్రాములు బంగారం,మొత్తం బంగారం 112 (గా) వెండి 980 గ్రాములు వచ్చినది. 64 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినది. 31 రోజులు 1,34,04,176 రూ, వచ్చినది.ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు, తెలిపారు. ఈ కార్యక్రమంలోఅర్చకస్వాములు, గ్రామస్థులు, శ్రీవారి సేవకులు, దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 29:**

తూర్పు గోదావరి జిల్లాలోని జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగినది. డిఎల్ఎస్ఏ సభ్య కన్వీనర్ జిల్లాలో ఇసుక సరఫరా పాయింట్ల స్థితిని వివరించారు. 15 ఓపెన్ ఇసుక రీచ్లు, 18 ఇసుక డీ-సిల్టేషన్ సరఫరా పాయింట్లు, ఫోర్ షోర్ ప్రాంతంలో, 13 ఇసుక డీ-సిల్టేషన్ సరఫరా పాయింట్లు ఫోర్ షోర్ వెలుపల ప్రాంతంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 04 సెమీ మెకనైజ్డ్ రీచ్లు తూర్పు గోదావరి జిల్లాలో అవసరాల కొరకు, 05 సెమీ మెకనైజ్డ్ రీచ్లు ఇసుక లబ్యత లేని జిల్లాల కొరకు కేటాయించడమైనది. వర్షాకాల అవసరాల నిమిత్తం ఇసుకను స్టాక్ యార్డ్ ల వద్ద నిల్వ చేయబడింది. నిల్వ ప్రాంతం వద్ద ఇసుక కొనుగోలు కొరకు ఇసుక లభ్యత ప్రాంతం ఆధారంగా తూర్పు గోదావరి జిల్లా స్థాయి ఇసుక కమిటీ మెట్రిక్ టన్ను ఇసుకకు ధరను నిర్ణయించడమైనది. జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్, రాజమహేంద్రవరం స్టాక్ యార్డుల సంబంధిత కాంట్రాక్టర్ ఏజెన్సీలు డిఎల్ఎస్సి నిర్ణయించిన ఛార్జీలను అనుసరించి స్టాక్ యార్డుల వద్ద రేట్లను ప్రదర్శించాలని, వినియోగదారుల నుండి ఖచ్చితంగా అదే మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, కాంట్రాక్టర్లు స్టాక్ యార్డుల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వివరాలు చూపించే డిస్ప్లే బోర్డులను అవాంచనీయ సంఘటనలను నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలను నిర్వహించాలి. ఓవర్లోడింగ్, అనధికారిక



రవాణా, రవాణా సమయంలో ఇతర అవాంచనీయ సంఘటనలను నివారించడానికి ఇసుక రవాణా మార్గాలపై కఠినమైన నిఘా ఉంచాలని పోలీసు శాఖను ఆదేశించారు. మే 2021 నుండి మే 2024 వరకు గత ప్రభుత్వ ఇసుక విధానంలో జరిగిన ఇసుక త్రవ్వకముల గూర్చి ఏపీ ఎస్ఏసి, ఐటిఈ అండ్ సి విభాగం వైస్ చైర్మన్ గూగుల్ ఎర్త్ ప్రో డేటా ద్వారా అందుబాటులో ఉన్న హై రిజల్యూషన్ ఉపగ్రహ ఊహను ఉపయోగించి రాష్ట్రంలోని నదులు, ఇసుక రీచ్ల మీదుగా అక్రమ ఇసుక తవ్వకాలపై వివరణాత్మక నివేదిక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు సమర్పించారు. సదరు నివేదిక పై జిల్లా స్థాయి ఇసుక కమిటీలో చర్చించి తగు చర్యలు తీసుకోవలసిందిగా గనుల శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ వారు కోరినందున, నివేదికలో తెలసిన అంశాలను శాఖపరమైన రికార్డులతో పరిశీలించవలసిందిగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ వారు ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఎస్పీ డి.నరసింహా కిషోర్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూగుమామిడిలో ఘనంగా శ్రీ గంగాలమ్మ జాతర వేడుకలు..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కంబాల శ్రీనివాస రావు..

## జాతర వేడుకలకు కంబాల రెండు లక్షలు రూపాయలు విరాళం





**గంగవరం, పెన్ పవర్, మే 29:**

గంగవరం మండలం నూగుమామిడి గ్రామంలో శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ జాతర మహోత్సవాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గిరిజనులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, హరతులు పట్టి, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. శ్రీ గంగాలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలకు అయ్యే ఖర్చు రెండు లక్షలు రూపాయలను కంబాల శ్రీనివాసరావు విరాళంగా అందజేశారు. సందర్భంగా నిర్వహించిన గిరిజన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు, ఆటల పోటీలను తిలకించారు. గిరిజనులతో కలిసి కోలాటం నృత్యం చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు పరిరక్షించుకోవడం కోసం ఏజెన్సీ ప్రాంతంలో జాతరలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. కొంతమంది విదేశీద్రోహులు మనదేశంలోకి చొరబడి హిందువులను నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, ఇటువంటి శక్తులను హిందువులందరూ ఐక్యంగా ఉండి ఎదుర్కోవాలని కోరారు. గిరిజనులు తనకు అండగా ఉంటే ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





తాను ఓట్ల కోసం, లేక రాజకీయాలు కోసమో ఇక్కడకు రాలేదని, నా చిన్నతనంలో రంపచోడవరం సంతకు వచ్చి వ్యాపారం చేసుకునే వాడినని, ఆ కాలంలో మీ తాతలు, ముత్తాతలు నన్ను ఆదరించారన్నారు. ఆ కృతజ్ఞతతో గిరిజన సేవ చేస్తున్నానన్నారు. ఎవరికి ఏ సాయం కావలసిన తన వద్దకు వస్తే సహాయం చేస్తానన్నారు. జగ్గంపేట రంపచోడవరం, రాజానగరం మూడు నియోజకవర్గల్లోని గ్రామాలలోని నూతన, ఆలయాల నిర్మాణం, శిధిలవస్థ ఆలయాల అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తనకు తోడుగా నిలబడితే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానని వెల్లడించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ జాతర వేడుకలో కోలాటం డాన్స్ వేసిన గిరిజన మహిళల ప్రతిభను మెచ్చి వారికి పదివేల రూపాయలు నగదును కంబాల శ్రీనివాసరావు అందజేశారు. తొలిత గంగవరం మండలం అముదాలబంధ గ్రామానికి కంబాల శ్రీనివాసరావు సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని వినాయక, రామాలయం ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. రామాలయం అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, బత్తిన వీరాంజనేయులు, దేశాల నరేష్, చింతాల కన్నారావు, వనవాసి కల్యాణ ఆశ్రమం జిల్లా అధ్యక్షులు కాటం రెడ్డి, పోతూరి వెంకట కృష్ణ, కే. శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ బొగ్గుల అబ్బాయి రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు, సమరసత పౌండేషన్ డివిజన్ ప్రచారక్ విశ్వనాధం, పలకశెట్టి శ్రీను, ఆనంద్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# నేడు పాడేరులో జాబ్ మేళా

## యువత సద్వినియోగం చేసుకోండి

## జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి డాక్టర్ పి.రోహిణి



**పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 29:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యం లో స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం నందు ఈ నెల 30 వ తారీఖు శుక్రవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్.పి.రోహిణి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ జాబ్ మేళా లో దాదాపు ఎనిమిది ప్రసిద్ధ కంపెనీలు పాల్గొంటున్నాయి దాదాపు 500 పై చిలుకు కొలువులు వున్నట్లు తెలిపారు. దీనికి 5వ తరగతి నుండి పదవ తరగతి,జిఎన్ఎం,ఎఎన్ఎం మరియు ఐటిఐ, డిప్లొమా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు హర్హులని తెలిపారు.ఆసక్తి వున్న 18 నుండి 40 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతీ యువకులు స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధార్ కార్డు మరియు బయో డేటా తొ పాటు తను చదువుకున్న ధ్రువ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 6302636174 లేదా 9949927899 నెంబరులను సంప్రదించ వచ్చని తెలిపారు.

# తూర్పు నుంచే ప్రారంభమైన సినిమా వివాదం

**కాకినాడ, మే 29, పెన్ పవర్:** జూన్ 1వ తేదీ నుంచి సినిమా థియేటర్ల బంద్‌కు ఎగ్జిబిటర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్‌లోని ఓ వర్గం పిలుపునిచ్చింది. దీనిని తెలుగు ఫిల్మ్ చాంబర్ ఖండించింది. థియేటర్ల బంద్‌కు ఎలాంటి అవకాశం లేదని ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఈ విషయం చేరింది. జూన్ 12వ తేదీన 'హర హర వీర మల్లు' సినిమా రిలీజ్‌కు ముందు ఇలాంటి ప్రకటనలు రావడం, దానిపై ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ పోలీసు విచారణకు ఆదేశించడంతో ఇది సంచలనంగా మారింది. ఆ నలుగురు ఇండస్ట్రీ వ్యక్తుల వల్లే ఇదంతా అన్న చర్చ తీవ్రంగా సాగింది. దీనిపై దిల్ రాజు, అల్లు అరవింద్ వంటి సినిమా ప్రముఖులు మాట్లాడారు. అయితే, దీనిపై దిల్ రాజు మాట్లాడుతూ ఈ బంద్‌తో తమకు సంబంధం లేదని, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ జనసేన పార్టీ నేతే కారణమని ప్రెస్‌మీట్‌లో ప్రకటించడం మరింత సంచలనంగా మారింది.జనసేన పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన అత్తి సత్యనారాయణ ఎగ్జిబిటర్ కమ్ డిస్ట్రిబ్యూటర్. 'అను శ్రీ ఫిల్మ్స్' పేరుతో సినిమా డిస్ట్రిబ్యూటర్‌గా అత్తి సత్యనారాయణకు పేరుంది. అంతేకాకుండా, తెలుగు సినీ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో కార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లా డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కూడాను. రాజమండ్రిలో జేకే క్లాసిక్‌లో జరిగిన సమావేశంలో ఆయన సినిమా బంద్ పిలుపునకు భాగస్వామి అయ్యారన్న వార్తలు బయటకు వచ్చాయి.సినిమా థియేటర్ల బంద్ పిలుపు అనేది ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడం వల్ల వచ్చింది. ఈ పిలుపు వెనుక అత్తి సత్యనారాయణ ఉండటం వల్ల తూర్పుగోదావరి జిల్లా పేరును దిల్ రాజు ప్రస్తావించారు. అయితే, ఉభయ గోదావరి జిల్లా విషయానికి వస్తే, ఇక్కడ పెద్ద సంఖ్యలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉన్నాయి. ఏపీలో దాదాపు వెయ్యి సింగిల్ స్క్రీన్ థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు ఉంటే, అందులో ఉభయ గోదావరి జిల్లాల్లో 50 నుంచి 60 వరకు థియేటర్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. టికెట్ల ధరల నియంత్రణ, థియేటర్ల అద్దె విధానం కాకుండా రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేయాలని, కొత్త సినిమాలను ఓటీటీలలో కొంత ఆలస్యంగా విడుదల చేయాలని లేకపోతే థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకమని ఇక్కడి ఎగ్జిబిటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా నుంచి ఈ డిమాండ్ మొదలై సినిమా హాళ్ల బంద్ వరకు వెళ్లింది. సినిమా రంగానికి సంబంధించి కూడా ఉభయ గోదావరి జిల్లాల ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. అలా థియేటర్ల బంద్ సమస్య రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. చివరకు ఈ పిలుపుకు వెనుక ఉన్నారన్న కారణంతో జనసేన నాయకుడు అత్తి సత్యనారాయణపై వేటు పడింది.

# ఆపరేషన్ వైసీపీ స్టార్ట్...

**విజయవాడ, మే 29, పెన్ పవర్:** ఆపరేషన్ వైసీపీ.. అంటే.. వైసీపీని కాపాడుకునే ప్రయత్నం. ఆది నుంచి అన్ని విషయాల్లోనూ పార్టీని అన్ని విధాలా కాపాడుకునే ప్రయత్నం ప్రారంభమైందా? అంటే.. వైసీపీ వర్గాల నుంచి ఔననే సమాధానం వస్తోంది. మద్యం కుంభకోణం కేసు తీవ్రతరం కావడం.. ఇటీవల సీఎం చంద్రబాబు కూడా.. కేంద్రం చెవిలో వేయడం.. ముఖ్యంగాకేంద్ర హోం మంత్రి అమిత్ షా వంటివారు.. కూడా చంద్రబాబుకు ఈవిషయంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న చర్చ సాగుతుండడంతో జగన్ అలెర్టయ్యారన్న సంకేతాలు వస్తున్నాయి.ఒకవేళ ఆయన జైలుకు వెళ్లాల్సి వస్తే.. వెళ్లేందుకు సిద్ధమని ఆయనే స్వయంగా చెప్పారు. "రండి. విజ యవాడలోనే ఉన్నా.. జైలు కొత్తకాదు.. కేసులు కూడా కొత్తకాదు. రాజకీయాలలో ఉన్నప్పుడు వాటికి భయ పడతామా!" అని తేల్చి చెప్పారు. ఈ మాట ఆయన నోటి నుంచే వచ్చిందంటే.. %-%విషయం%-% ఆయన వర కు చేరిందన్నది పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగా ఆయన జైలుకు వెళ్తే... పార్టీని కాపాడేందుకు ఎవరూ లేరు. అమ్మ, చెల్లి కూడా రివర్స్ అయ్యారు.ఈ క్రమంలోనే ముందుగానే పార్టీ విషయంపై అప్రమత్తంగా ఉన్నట్టు తెలుస్తోంది. అదే.. ఆపరేషన్ వైసీపీ అంటున్నారు. పార్టీ పగ్గాలను ఒక %-%కీలక వ్యక్తి%-%కి అప్పగించడంతోపాటు.. పార్టీ తరఫున ప్రచారం చేసేందు కు.. ప్రజల్లోకి వెళ్లేందుకు కూడా.. ఒక %-%టీం%-%ను కూడా జగన్ రెడీచేసుకున్నట్టు సమాచారం. అంతేకాదు.. ఇప్పటికే ఆయనకు దూరమైన ఐప్యాక్‌ను కూడా చేరువ చేసుకుంటున్నట్టు తెలిసింది. గతంలో కొందరు ఆయనకు దూరమైనా.. ఇప్పుడు చేరువ చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేసుకునే %-%మంత్రదండం%-% సంక్షేమ, పథకాల తాలూకు ఎసెన్స్ తగ్గకుండా.. ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కూడా జగన్ రెడీ అయ్యారని సమాచా రం. ప్రస్తుతం ఆపరేషన్ వైసీపీపై గత రెండు రోజులుగా జగన్ అంతర్గతంగా చర్చించుకుంటున్నారని.. దీనిలో ఒకరిద్దరు ఢిల్లీకి చెందిన నాయకులు(ఓ కీలక పార్టీ అని ప్రచారం జరుగుతోంది.) కూడా ఉన్నార ని.. సమాచారం. అయితే.. అరెస్టు కాకుండా చర్యలు తీసుకునే ప్రయత్నం మంచిదని.. కొందరు చెబుతున్నారు. సో.. మొత్తానికి ఆపరేషన్ వైసీపీ అయితే.. స్టార్ట్ అయింది. ఇది ఎలాంటి మలుపు తీసుకుంటుంది. ఏమేరకు వైసీపీకి మేలు చేస్తుంది? అనేది చూడాలి.

# హస్తినతో బంధాలు తెగినట్టేనా



**విజయవాడ, మే 29, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఢిల్లీలో పట్టు పోయినట్లు పైకి మాత్రం కనిపిస్తుంది. నిన్న మొన్నటి వరకూ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ తరచూ ఢిల్లీ వెళ్లేవారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లు కలసి వచ్చేవారు. ఢిల్లీ పెద్దలు కూడా జగన్ ను ఆదరించేవారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు అందరితో పరిచయాలు పెంచుకుని కొన్ని ప్రాజెక్టులను కూడా ఏపీకి తేగలిగారు. దీంతో పాటు తనకు నాడు మిధున్ రెడ్డి, విజయసాయిరెడ్డి ఢిల్లీలో ఉండి అన్ని రకాలుగా కొంత సహకారం అందించేవారు. జగన్ ఐదేళ్లలో అనేక సార్లు ఢిల్లీకి వెళ్లి మోదీని కలిసి వచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా జగన్ ను ఆప్యాయంగా పలకరించేవారు. దగ్గరకు తీసుకునే వారు. అలాంటి జగన్ గత ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత ఢిల్లీ గడప తొక్కలేదు. ఢిల్లీతో కనెక్షన్ కట్ అయింది. ఎన్నికలకు ముందే బీజేపీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తు పెట్టుకోవడంతో ఢిల్లీకి ఉన్న సంబంధాలు దాదాపు తెగిపోయాయి. జగన్ ను ఢిల్లీలో పట్టించుకునే వారే లేరు. అదే సమయంలో ఢిల్లీలో తన పార్టీ తరుపున లాబీయింగ్ చేసే వారు కూడా లేరు. విజయసాయిరెడ్డి కూడా పార్టీని వీడి వెళ్లిపోవడంతో ఇక ఢిల్లీలో పెద్దలను కలసి మాట్లాడే వారే లేరు. జగన్ నేరుగా వెళ్లి కలిసే పరిస్థితి లేదు. అదే సమయంలో ఢిల్లీ పెద్దలు ఇంకా జగన్ పట్ల కొంత సాఫ్ట్ కార్నర్ తోనే ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. జగన్ మళ్లీ పుంజుకునే అవకాశాలున్నాయన్న సమాచారంతో ఢిల్లీ పెద్దలు పెద్దగా జగన్ ను టార్గెట్ చేయడం లేదన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతుంది. జగన్ కు ప్రజల్లో ఉన్న అభిమానం, గత ఎన్నికల్లో నలభై శాతం ఓట్లు రావడంతో జగన్ ను సులువుగా వదులుకునేందుకు సిద్ధంగా లేరు. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నుంచి కేంద్ర మంత్రుల వరకూ చంద్రబాబు నాయుడును, పవన్ కల్యాణ్ ను పొగుడుతున్నారు తప్పించి, జగన్ ను మాత్రం పన్నెత్తుమాట అనడం లేదన్న కామెంట్స్ హస్తినలో వినిపిస్తున్నాయి. జగన్ తమకు బయట నుంచి మద్దతు ఇస్తుండటంతో పరోక్షంగా కొంత మేలు చేసే ఉద్దేశ్యంతోనే ఢిల్లీ పెద్దలున్నారని, హాని మాత్రం తలపెట్టరన్న వ్యాఖ్యలు రాజకీయంగా వినిపిస్తున్నాయి. జగన్ కూడా అదే ధైర్యంతో ఉన్నారని తెలిసింది. .. అయితే ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు విచారణ చేస్తున్నప్పటికీ అది తూతూ మంత్రమేనంటున్నారు. ఇందులో జగన్ పార్టీని పెద్దగా ఇబ్బందులు పెట్టే అవకాశం లేకపోవచ్చు. కూటమిలోని మిత్ర పక్షాలైన టీడీపీ, జనసేన పార్టీలను సంతృప్తి పర్చడానికే ఈడీ మద్యం కేసులో విచారణను ఈడీ ప్రారంభించిందని, అంతే తప్ప ఈ విషయంలోనూ జగన్ కు పెద్దగా నష్టం జరిగే అవకాశం లేదని అంటున్నారు. ఎందుకంటే జగన్ తో భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేసే ఛాన్స్ కూడా లేదన్నది విశ్లేషకుల అంచనా. మొత్తం మీద హస్తిన జగన్ పక్కనే ఉందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# టీడీపీలో కోవర్టులు ఎవరు...



**విజయవాడ, మే 29, పెన్ పవర్:** టీడీపీ. అది కరుడుగట్టిన పసుపు కార్యకర్తల సమూహం. ఎన్టీఆర్ నుంచి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ వరకు అందరి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఉంటారు. అదంతా కరుడు గట్టిన బ్యాచ్. పవర్‌లో ఉన్నా లేకున్నా పార్టీ కోసమే పని చేసే వాళ్లుంటారు. అలాంటప్పుడు టీడీపీలో కోవర్టులు ఎవరు అన్నది హాట్ టాపిక్ అవుతోంది. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ పొలిటికల్ సెన్సేషన్ అవుతున్నాయి. టీడీపీలో వైసీపీ కోవర్టులు ఉన్నారన్న బాబు..తమతో ఉంటూ వాళ్ల శత్రువులను ఎలిమినేట్ చేస్తున్నారని ఫైరవుతున్నారు చంద్రబాబు. కోవర్టులను టీడీపీలోకి పంపి ఆ కోవర్టుల ద్వారా మీ ఎజెండా అమలు చేయాలనుకుంటే అది సాధ్యం కాదంటూ స్ట్రెయిట్ ఫార్వర్డ్‌గా వార్నింగ్ ఇచ్చారు.మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు చేసిన సంచలన వ్యాఖ్యలపై అటు టీడీపీలో, ఇటు వైసీపీలో చర్చనీయాంశం అయ్యాయి. ఎవరైనా పదవి కోసం వస్తారు. ఆస్తులు కాపాడుకోవడం వస్తారు. అధికార పార్టీలో ఉండాలన్న ఆశతో జంపింగ్ చేస్తారు. కానీ పగ కోసం పార్టీ మారడం కొత్త ట్రెండా అన్న డిస్కస్ జరుగుతోంది. చంద్రబాబు చెప్పింది కాస్త పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ మూవీలాగే అనిపించినా.. ఏపీలో ఇప్పుడేది సీన్ నడుస్తోందట. అందుకే కోవర్టుల విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారని చర్చించుకుంటున్నారు తెలుగు తమ్ముళ్లు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని ఘటనలే చంద్రబాబు వ్యాఖ్యలకు కారణమట.ఒంగోలు, మాచర్లలలో జరిగిన హత్యలు కోవర్టుల ప్రమేయంతో జరిగాయని భావిస్తోందట టీడీపీ హైకమాండ్. వైసీపీ కుట్ర రాజకీయాల్లో భాగంగా కోవర్టులను టీడీపీలోకి పంపిస్తుందని అనుమానమంటున్నారు. కొందరు వైసీపీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో తమ ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు.. ప్రభుత్వం మారగానే టీడీపీలోకి జంప్ అయ్యారని ఆలస్యంగా పసిగట్టారట. రాజకీయ రక్షణ కోసం టీడీపీలో చేరినట్లుగా నటిస్తూ పాతకక్షలు తీర్చుకోవడానికి..అధికార పార్టీగా ఉన్న టీడీపీని అస్త్రంగా వాడుకుంటున్నారనే సమాచారం చంద్రబాబుకు చేరిందంటున్నారు. పైగా టీడీపీ వర్గపోరుతో చంపుకుంటున్నారని వైసీపీ ప్రచారం చేస్తుండటం చంద్రబాబుకు ఆగ్రహం తెప్పించిందట.ఇంటర్నల్ రిపోర్ట్ ఆధారంగానే మహానాడు వేదికగా చంద్రబాబు అలా స్టేట్‌మెంట్ ఇచ్చారని..క్యాడర్‌ను కూడా అలర్ట్ చేశారని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు. పల్నాడు జంట హత్యల ఘటన వెనుక వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందనేది టీడీపీ హైకమాండ్ అనుమానమట. పిన్నెల్లి మద్దతుతోనే గుండ్లపాడు హత్యలు జరిగాయని..అధికారం పోవడంతోనే పిన్నెల్లికి సన్నిహితంగా ఉన్న కొందరు వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించి..టీడీపీలో చేరి తమ నేతలను హతమార్చారని మండిపడుతున్నారు తెలుగు తమ్ముళ్లుఅయితే పొద్దుతిరుగుడు పువ్వులతో జాగ్రత్తగా ఉండాలంటూ వైసీసీని వీడి కూటమి పార్టీల్లోకి వస్తున్న నేతల గురించి ఈ మధ్య మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలకు పోలీసు అధికారులు సహకరిస్తున్నట్టు టీడీపీలో చర్చ జరుగుతోంది. పల్నాడు జిల్లా ఎస్పీ వ్యవహారశైలిపైనా టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు కోవర్టులకు సహకరిస్తున్నట్టు అనుమానిస్తున్నారు. ఫ్యాక్షన్ ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో కోవర్టు రాజకీయాలు ఎక్కువగా జరుగుతున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు హత్య జరిగాయి. ఆ హత్యలు చేసుకుంది టీడీపీలోని రెండు వర్గాలేనని పోలీస్ అధికారులు ప్రెస్‌మీట్లు పెట్టి మరీ స్టేట్‌మెంట్లు ఇచ్చుకున్నారు. దీన్ని అస్త్రంగా మార్చుకుని..కూటమి ప్రభుత్వంలో లా ఆర్డర్ దెబ్బతిందని..టీడీపీ హత్యలను ప్రోత్సహిస్తుందని వాయిస్ రైజ్ చేస్తూ వచ్చింది వైసీపీ.అయితే హత్యల విషయంలో డిటేయిల్డ్ రిపోర్ట్ తెప్పిస్తే..హత్యకు పాల్పడ్డ వారంతా టీడీపీలో కొత్తగా చేరిన వారేనని గుర్తించారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాగానే.. టీడీపీ కండువా కప్పుకుని సేఫ్‌గా షెల్టర్ పొందడమే కాకుండా..టీడీపీలో ఉన్న తమ నేతలను వైసీపీ వలస నేతలు చంపారని ఆలస్యంగా గ్రహించారట. అందుకే చంద్రబాబు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారని..కోవర్టుల విషయంలో పార్టీలో ఇంటర్నల్‌గా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రెడీ చేసిందట టీడీపీ హైకమాండ్.

# లోకేష్ టీమ్ లో అంతా యువతరమే

**కడప, మే 29, పెన్ పవర్:**
నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీలో లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? టిడిపిలో సీనియర్లంతా ఇప్పుడు ముక్తకంఠంతో కోరుకుంటున్నది అదే. మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంచి సమయం అని చంద్రబాబుకు సూచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి నాయకత్వ పరంగా ఎటువంటి లోటు లేదు. అపర చాణిక్యుడిగా పేరొందిన చంద్రబాబు ఉన్నారు. కానీ చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దృష్ట్యా.. నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయంలో పార్టీలో చంద్రబాబు లేరు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అక్కడకు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో టిడిపి తరఫున చంద్రబాబు పోటీ చేయలేదు. కానీ పార్టీలో చేరిన నాటి నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. అదే చంద్రబాబు రాజకీయానికి ప్లస్ గా మారింది. చంద్రబాబు టీం లోకి పూసపాటి అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కింజరాపు ఎర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప.. ఇలాంటి నేతలంతా చంద్రబాబు సన్నిహితులుగా ముద్రపడ్డారు. చంద్రబాబుతో పార్టీ వీరు రాజకీయంగా ఎదిగారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి వీరికి ప్రాధాన్యత దక్కుతూనే ఉంది. మీరు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని మరింత పెంచుకునేలా చేశారు.అయితే ఇప్పుడు లోకేష్ అటువంటి టీం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు దశాబ్దాల పాటు టిడిపి ఉనికి చాటుకునేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే చంద్రబాబుకు మాదిరిగా లోకేష్ కు సైతం వలయంగా ఉండే నాయకత్వం ఇప్పుడు అవసరం. ఇప్పటికే లోకేష్ టీం పటిష్ట దిశగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ టీం పనిచేసింది. ఆ టీం కు చెందిన కొంతమంది ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలకు ఎన్నికయ్యారు కూడా. అయితే చంద్రబాబు సన్నిహిత నేతల వారసులు కూడా.. లోకేష్ టీంలో ఉండడం విశేషం.వాస్తవానికి శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు తెలుగుదేశం పార్టీకి పటిష్ట నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడపడం, సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శక నిలవడం, అధినేతకు నమ్మకస్తులుగా ఉండేవారే ఈ టీంలో తప్పకుండా ఉంటారు. అయితే అలాంటివారు ఎవరు అన్నదిద

ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది. శ్రీకాకుళం నుంచి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష, విజయనగరం నుంచి సుజయకృష్ణ రంగారావు, అదితి గజపతిరాజు%ొ% విశాఖ జిల్లా నుంచి గంటా శ్రీనివాస్, చింతకాయల విజయ్, వంగలపూడి అనిత%ొ% గోదావరి జిల్లాల నుంచి జ్యోతుల నవీన్, సానా సతీష్, పుట్ట మహేష్ కుమార్ యాదవ్.. కృష్ణాజిల్లా నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, బుద్ధ వెంకన్న పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గుంటూరు జిల్లా నుంచి కోడెల శివరాం, కోవెలమూడి రవీంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయలు.. ప్రకాశం జిల్లా నుంచి దామచర్ల సత్య.. నెల్లూరు జిల్లా నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. రాయలసీమ జిల్లాల నుంచి బైరెడ్డి శబరి, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పరిటాల శ్రీరామ్, జెసి పవన్ రెడ్డి, అస్మిత్ రెడ్డి వంటి వారు లోకేష్ టీం అని ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బెజవాడ నుంచి లూప్ లైన్ లోకి ట్రైన్లు

**విజయవాడ, మే 29, పెన్ పవర్:**
భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జంక్షన్ లలో ఒకటి. హౌరా-చెన్నై, న్యూ ఢిల్లీ -చెన్నై, విజయవాడ -నిడదవోలు (లూప్ ) వంటి కీలక మైన రైల్వే లైను ఈ స్టేషన్ గుండా వెళ్తాయి. 10 ప్లాట్ ఫామ్ లు,24 ట్రాకులు తో రద్దీగా ఉండే ఈ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రైళ్లన్నీ ఇతర స్టేషనులకు తరలి వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం కేవలం 6 ఎక్స్ప్రెస్ రైళ్లు మాత్రమే విజయవాడ నుంచి (అంటే ఆరిజన్ స్టేషన్ విజయవాడ గా) నడుస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ స్టేషన్ నుంచి బయలుదేరే ఎక్స్ప్రెస్ రైళ్లు 6 మాత్రమే ఉన్నాయి. అవి 3 సిస్టర్స్ గా పిలుచుకునే

1) ట్రైన్ నెంబర్ 12713- విజయవాడ- కాచిగూడ- శాతవాహన ఎక్స్ ప్రెస్

2) ట్రైన్ నెంబర్ 12711- విజయవాడ- చెన్నై - పినాకిని ఎక్స్ ప్రెస్

3) ట్రైన్ నెంబర్ 12718- విజయవాడ- విశాఖపట్నం- రత్నాచల్ ఎక్స్ ప్రెస్

ఈ మూడు సూపర్ ఫాస్ట్ రైళ్లను త్రీ సిస్టర్స్ గా పిలుస్తారు. ఈ మూడూ ఉదయం 6 గంటల ప్రాంతంలో విజయవాడ స్టేషన్ నుండి బయలుదేరి మళ్లీ సాయంత్రానికి విజయవాడ చేరుకుంటాయి.అవి ట్రైన్ నెంబర్ 12707/12708 చెన్నై-విజయవాడ- చెన్నై జన శతాబ్ది ఎక్స్ప్రెస్. ఇది మంగళవారం మినహా మిగిలిన 6 రోజులూ ప్రయాణిస్తుంది. విజయవాడలో మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ ట్రైన్ బయలుదేరుతుంది.2) 12743/12744- గూడూరు- విజయవాడ- గూడూరు- విక్రమసింహపురి అమరావతి ఎక్స్ ప్రెస్. ఈ ట్రైన్ ప్రతిరోజు విజయవాడలో 6 గంటలకు బయలుదేరుతుంది. 3) 12796/12795 లింగంపల్లి- విజయవాడ- లింగంపల్లి ఎంప్లాయిస్ స్పెషల్. ఈరైలు ప్రతిరోజు సాయంత్రం 5:30 కి విజయవాడలో బయలుదేరి లింగంపల్లి వెళుతుంది.

ఓవరాల్ గా విజయవాడకు ప్రస్తుతం మిగిలిన ఆరు ఇంటర్సిటీ రైళ్లు ఇవి మాత్రమే. ఇంతకుముందు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లే ధర్మవరం రైళ్లను ఇప్పుడు మచిలీపట్నం నుంచి ఒకటి, నరసాపురం మరొకటి గా మార్చేశారు. అలాగే

విజయవాడ హౌరా మధ్య తిరిగే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ ను తిరుపతి కి తీసుకుపోయారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమైన విజయవాడ రాయగడ ప్యాసింజర్ ను ఎక్స్ప్రెస్ గా ప్రమోట్ చేసి దానిని గుంటూరు రాయగడగా మార్చేశారు. ప్రస్తుతం విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందేభారత్ ను కూడా నరసాపురం నుంచి నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే అతి ముఖ్యమైన విజయవాడ రైల్వే స్టేషన్ ఆరిజన్ స్టేషన్గా ఉండే ఆరు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లు కొన్ని ప్యాసింజర్ రైళ్లు మాత్రమే మిగులుతాయి.విజయవాడ స్టేషన్ కి అతి ముఖ్యమైన సమస్య స్థలం లేకపోవడం. ఎప్పుడో 1888లో కట్టిన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఏడు ప్లాట్ ఫామ్ లుండి ఉండేవి. ప్రస్తుతం వన్ టౌన్ సైడు మరో మూడు ప్లాట్ ఫామ్ లు పెంచి మొత్తానికి 10 చేశారు. ప్రస్తుతం ఈ స్టేషన్ NSG 1 క్యాటగిరి లో ఉంది. అంటే కనీసం లక్ష మంది ప్రయాణికులు రోజు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. 190 ట్రైన్స్,170 గూడ్స్ రైళ్లు విజయవాడ స్టేషన్ మీదుగా ప్రతిరోజు ప్రయాణిస్తుంటాయి. దానితో స్టేషన్ నుండి కొత్తగా బయలుదేరే రైళ్లను వేయలేకపోతోంది రైల్వే శాఖ. హాలో కొత్తగా వేసే రైళ్లకి ఇక్కడ ప్లేస్ ఉండటం లేదు. ఏదన్నా కొత్త రైలు విజయవాడ నుంచి బయలుదేరేలా దానిని ప్లాట్ ఫామ్ పై ఎక్కువసేపు నిలిపి ఉంచాలి. దానివల్ల వేరే రైళ్లకు అడ్డంకిగా మారుతుంది. అందుకే ప్రస్తుతం కొత్త రైళ్లను విజయవాడ నుంచి బయలుదేరేలా వేయడం లేదు. పోనీ ప్లాట్ఫామ్ లు పెంచుదామా అంటే విజయవాడ రైల్వే స్టేషన్ సరిగ్గా నగరం నడిబొడ్డున ఉంది. అక్కడ కొత్తగా ప్లాట్ ఫామ్ లు కట్టే అవకాశం లేదు. ప్రస్తుతం ఈ సమస్యకు విజయవాడకి చుట్టుపక్కల శాటిలైట్ స్టేషన్లు కట్టడం ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది రైల్వే శాఖకు. అందుకే విజయవాడ నిడదవోలు మార్గంలో రామవరప్పాడు, విజయవాడ హౌరా మార్గంలో గుణదల, విజయవాడ న్యూఢిల్లీ మార్గంలో రాయనపాడు స్టేషన్లను సాటిలైట్ స్టేషన్లుగా ఆధునికంగా మార్చుతున్నారు. మరొక మూడు నాలుగు నెలల్లో ఇవి రెడీ అయిపోతే చాలా ట్రైన్లను విజయవాడ మెయిన్ స్టేషన్కు రాకుండా డైవర్ట్ చేయొచ్చు. అప్పుడు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లేలా సరికొత్త రైళ్లను కేటాయించే అవకాశం కేంద్రానికి ఉంటుంది. అందుకే రైల్వే డిపార్ట్మెంట్ ఈ సాటిలైట్ స్టేషన్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# మా జట్టులోని ఆ నలుగురు ఆటగాళ్లు టీమిండియాకు ఆడతారు: రికీ పాంటింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ సమిష్టిగా రాణిస్తుంది. ఏ ఒక్కరి మీద ఆధారపడకుండా ఆ జట్టు జట్టుగా ఆడుతూ విజయవంతంగా ముందుకు వెళ్తుంది. ఈ టోర్నీకి ముందు ఎలాంటి అంచనాలు లేకపోయినా లీగ్ దశలో అదరగొట్టి ఏకంగా టేబుల్ టాపర్ గా నిలిచింది. మరో రెండు మ్యాచ్ లు గెలిస్తే తొలిసారి టైటిల్ కల నెరవేర్చుకుంటుంది. ఇందులో భాగంగా గురువారం (మే 29) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో క్వాలిఫయర్ 1 ఆడుతుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే నేరుగా ఫైనల్ కు అర్హత సాధిస్తుంది. పంజాబ్ ఇంత మెరుగ్గా రాణించడానికి బ్యాటింగ్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అన్ క్యాప్డ్ ప్లేయర్లుగా దుములేపుతున్నారు. జట్టుకు కావాల్సిన మంచి ఆరంభాలని దాదాపు ప్రతి మ్యాచ్ లో వీరిద్దరూ అందించారు. ఇక శ్రేయాస్ అయ్యర్ తన కెప్టెన్సీ ఇన్నింగ్స్ తో అదరగొడుతున్నాడు. మిడిల్ ఆర్డర్ లో నేహాల్ వధేరా, శశాంక్ సింగ్ తమ పాత్రకు న్యాయం చేస్తున్నారు. పంజాబ్ బ్యాటింగ్ పట్ల మురిసిపోతున్న ఆ జట్టు హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తమ బ్యాటింగ్ యూనిట్ పై ప్రశంసలు కురిపించారు. ఏకంగా నలుగురు ప్లేయర్స్ భవిష్యత్ లో భారత జట్టుకు ఆడతారని ధీమా వ్యక్తం చేసాడు. ఇంతకీ ఆ నలుగురు ఎవరో ఇప్పుడు చూద్దాం.

రికీ పాంటింగ్ మాట్లాడుతూ.. " ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నేహాల్ వధేరా, శశాంక్ సింగ్ వంటి ఆటగాళ్ళు భవిష్యత్తులో భారత జట్టు తరపున ఆడతారని జోస్యం చెప్పాడు. ఈ సీజన్‌లో హర్‌ప్రీత్ బ్రార్, విజయ్‌కుమార్ వైశక్ జట్టు కోసం చేసిన పాత్రను మర్చిపోను. ప్రియాంష్ ఆర్యను చూస్తే మేము ఆర్యపై దృష్టి పెట్టాము. 24 ఏళ్ళ వయసులో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ప్రతిభ అద్భుతం. ఒక అన్ క్యాప్డ్ ప్లేయర్ గా ఐపీఎల్ లో అతను ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేశాడు. వధేరా మిడిల్ ఆర్డర్ టీమిండియా తరపున ఆడాలని భావిస్తున్నాను. శశాంక్ చాలా కూల్ అతని కూడా త్వరలో భారత జట్టులో స్థానం లభిస్తుంది". అని పాంటింగ్ తెలిపాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ జట్టు కాన్ఫిడెంట్ మాములుగా లేదు. ఆ జట్టు వరుసగా రెండు మ్యాచ్ లు గెలిస్తే తొలిసారి ట్రోఫీ గెలుస్తుంది. 2014 తర్వాత క్వాలిఫయర్ 1 ఆడుతున్న పంజాబ్.. ఈ సారి టైటిల్ వదలకూడదనే గట్టి పట్టుదలగా ఉంది. గురువారం (మే 29) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో క్వాలిఫయర్ 1 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే ఫైనల్ కు వెళ్తుంది. ఒకవేళ ఓడిపోయినా క్వాలిఫయర్ 2 లో గెలిచి ఫైనల్ కు వెళ్లేందుకు మరో అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పంజాబ్ ఫైనల్ కు వెళ్లి టైటిల్ గెలిచినా ఆశ్చర్యం లేదు.

# గుజరాత్‌తో ఎలిమినేటర్ మ్యాచ్.. ముంబై ప్లేయింగ్ 11లో చేరనున్న ఇద్దరు ఫారెన్ స్టార్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో ముంబై ఇండియన్స్ శుక్రవారం (మే 30) గుజరాత్ టైటాన్స్ తో ఎలిమినేటర్ మ్యాచ్ కు సిద్ధమవుతుంది. 5 ఐపీఎల్ టైటిల్స్ గెలిచిన ముంబై ఇండియన్స్ మరో ఐపీఎల్ టైటిల్ గెలవాలంటే వరుసగా మూడు మ్యాచ్ ల్లో గెలవాల్సిందే. ఏ ఒక్క మ్యాచ్ ఓడిపోయినా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఎలిమినేటర్ గెలిస్తే క్వాలిఫయర్ 2.. అది కూడా గెలిస్తే ఫైనల్. దీంతో ముంబై కుదురుకోవడానికి ఇక సమయం లేదు. ఇకపై ప్రతి మ్యాచ్ డూ ఆర్ డై కావడంతో విజయం కోసం తీవ్రంగా శ్రమించాల్సిందే.

గుజరాత్ టైటాన్స్ తో జరగబోయే మ్యాచ్ కు ముంబై ఎలాంటి ప్లేయింగ్ 11 తో బరిలోకి దిగబోతుందో ఆసక్తికరంగా మారింది. ముంబై స్టార్ ఫారెన్ ప్లేయర్లు రికెల్ టన్, విల్ జాక్స్ దూరం కావడం ముంబైకి గట్టి ఎదురు దెబ్బ. వీరి స్థానాల్లో చరిత అసలంక, బెయిర్ స్టో ప్లేయింగ్ 11లోకి రానున్నారు. వీరిద్దరూ తుది జట్టులో స్థానం దక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. ఎందుకుంట ముంబైకి మరో ఆప్షన్ లేదు. విల్ జాక్స్ స్థానంలో ముంబై ఇండియన్స్ జానీ బెయిర్ స్టోను నియమించుకుంది. ఈ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ రూ.5.25 కోట్ల రూపాయలకు ముంబై జట్టులో చేరనున్నాడు.ఈ రెండు మార్పులు మినహాయిస్తే ముంబై తమ ప్లేయింగ్ 11 లో ఎలాంటి మార్పులు చేయకపోవచ్చు. ట్రెంట్ బోల్ట్, మిచెల్ సాంట్నర్ ముంబై జట్టులో మరో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు. రోహిత్ శర్మ, తిలక్ వర్మ గాడిలో పడాల్సి ఉంది. ప్లే ఆఫ్స్ లో కూడా సూర్యకుమార్ యాదవ్ తన ఫామ్ కొనసాగిస్తే ముంబైకి తిరుగుండదు. హార్దిక్ పాండ్య బ్యాటింగ్ లో మెరుగవ్వాల్సి ఉంది. జస్ప్రీత్ బుమ్రాపైనే ముంబై మరోసారి అసలు పెట్టుకుంది.

**గుజరాత్ తో ఎలిమినేటర్ మ్యాచ్ కు ముంబై ఇండియన్స్ ప్లేయింగ్ XI (అంచనా) :**

జానీ బెయిర్‌స్టో (వికెట్ కీపర్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, చరిత్ అసలంక, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా

# ఎందుకు రిటైరయ్యావు.. కోహ్లీకి హర్భజన్ కూతురు మెసేజ్: విరాట్ హార్ట్ టచింగ్ రిప్లై





**హైదరాబాద్ పెన్ పవర్:** విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ ప్రపంచ క్రికెట్ లో సంచలనంగా మారింది. వరల్డ్ క్రికెట్ లో టాప్ ఫిట్ నెస్ ఉన్న క్రికెటర్ విరాట్ కోహ్లీ. పరుగులు చేయాలనే తపన ఇంకా ఉన్నప్పటికీ అనూహ్యంగా టెస్ట్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించి భారత క్రికెట్ తో పాటు ఫ్యాన్స్ కు బిగ్ షాక్ ఇచ్చాడు. 36 ఏళ్ళ కోహ్లీకి మరో మూడు నుంచి నాలుగేళ్లు ఈజీగా టెస్ట్ క్రికెట్ ఆడతారని భావించారు. కోహ్లీ మాత్రం అందరికీ ఊహించని షాకిస్తూ త్వరగానే టెస్ట్ ఫార్మాట్ కు వీడ్కోలు చెప్పాడు. కోహ్లీ రిటైర్మెంట్ పై షాకైన వారిలో భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నాడు. కోహ్లీ నిర్ణయం హర్భజన్ ను మాత్రమే కాదు అతని కుమార్తె హినయను కూడా షాక్‌కు గురిచేసిందని హర్భజన్ తెలిపాడు. కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించగానే హర్భజన్ కూతురు తన తరపున కోహ్లీకి మెసెజ్ పంపమని ప్రత్యేకంగా కోరిందని.. ఆ మెసేజ్ కు కూడా కోహ్లీ నుంచి ఎమోషనల్ రిప్లై వచ్చిందని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. హర్భజన్ మాట్లాడుతూ.. "విరాట్ కోహ్లీ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడో నాకు అర్థం కాలేదు. నా కూతురు నాతో, 'నాన్న, విరాట్ కోహ్లీ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడు? నేను అతనికి మెసేజ్ పంపాలనుకుంటున్నాను' అని అడిగింది.నా కూతురు విరాట్ కోహ్లీకి "నేను హినాయని. నువ్వు ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నావు?' అని రాసింది. ఆమె మనసు కూడా తట్టుకోలేకపోయింది. దానికి కోహ్లీ ఎమోషనల్ రిప్లై ఇచ్చాడు. విరాట్ కోహ్లీ నవ్వుతూ " బేటా.. నా టైం అయిపోయింది" అని సమాధానమిచ్చాడు. అని హర్భజన్ షేర్ చేశాడు. కోహ్లీ టెస్ట్ కెరీర్ విషయానికి వస్తే ఇండియా తరపున 123 టెస్టులు ఆడి 9230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 ఫిఫ్టీలు ఉన్నాయి. 'టెస్ట్ క్రికెట్‌లో తొలిసారి బ్యాగీ బ్లూ (ఇండియా క్యాప్) పెట్టుకొని14 ఏండ్లు గడిచాయి.



నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ

# కాజల్ కెరీర్ ముగిసినట్లేనా?



హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ సినిమా రిలీజ్ అయి రెండేళ్లు అవుతుంది. నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన 'భగవంత్ కేసరి'లో బాలయ్యకు జోడీగా నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. కానీ ఆ తర్వాత కాజల్ హీరోయిన్ గా కనిపించింది లేదు. రజనీకాంత్ నటించిన 'ఇండియన్ 2'లో నటించింది. కానీ అనూహ్యంగా ఆ పాత్రను 'ఇండియన్ 3' కి మళ్లించారు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియదు? ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు కూడా లేవు. బాలీవుడ్ లో 'సికిందర్' కాజల్ పాత్ర పేరుకే పరిమితమైంది. పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'లో గెస్ట్ రోల్ పోషిస్తుంది. 'ది ఇండియా స్టోరీ' అనే హిందీ చిత్రం చేస్తోంది. దీంతో పాటు 'రామయణ్' లోనూ ఓ కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్ గా పరిచయమై కాజల్ ఇప్పుడు అతిధి పాత్రలకు..సెకెండ్ లీడ్ కు పరిమితమవుతుంది.దీంతో కాజల్ కెరీర్ ముగిసినట్లేనా? అన్న ప్రచారం నెట్టింట మొదలైంది. అమ్మడికి ఇక హీరోయిన్ అవకాశాలు దాదాపు దూరమైనట్లే అంటున్నారు. తెలుగులో సీనియర్ హీరోలతో కూడా ఇప్పటికే పనిచేసింది. మళ్లీ వాళ్ల సరసన ఎంపిక చేయడం కూడా కష్టమే. లేదంటే? త్రిషలా బండి లాంగిచేది. కానీ ఇప్పుడున్న పోటీలో త్రిష లా ఛాన్సులందుకోవడం మాత్రం కాజల్ కి కష్టమనే మాట వినిపిస్తుంది.

టాలీవుడ్ లో ఇప్పుడు సౌత్ భామలదే హవా. ముంబై, ఢిల్లీ మోడల్స్ కంటే నేచురల్ పెర్ఫార్మర్లకే టాలీవుడ్ ప్రాధాన్యత ఇస్తుంది. ఐదేళ్లగా చెన్నై, కర్నాటక, కేరళ నుంచి ఎక్కువగా హీరోయిన్లు దిగుమతి అవుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చాలా తక్కువ మందిని తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కాజల్ కి అవకాశాలు మరింత జఠిలంగా మారతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

నభా నటేష్ అందం, స్టైల్ మరియు మనోజ్ఞతను కొల్లగొట్టింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com